



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 280 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ సోమవారం 16 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :280 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 16 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


### జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్లుంది..

## రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

- 'తల్లికి వందనం' సూపర్ సక్సెస్ అయిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్య
- తల్లుల ఆనందం చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందంటూ ఎద్దేవా
- జగన్ తన పత్రికలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కొందరు లబ్ధిదారులకు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే నిధుల విడుదలని స్పష్టం
- దొంగ లెక్కలు, అవినీతి జగన్ బ్రాండ్ అని, తమది కాదని విమర్శ
- జగన్‌కు రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తానంటూ లోకేశ్ వ్యంగ్యం



'తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. "తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన

వివరాలు 2లో...

### ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై

# జీఎస్టీ తగ్గించండి

## పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు

- కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో సీఎం చంద్రబాబు భేటీ...
- సీఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ భేటీ
- అమరావతిలో సమావేశం
- హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక
- ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు.

వివరాలు 2లో...

### దాడులు చేస్తే..అమెరికా

## ఫోర్స్ మొత్తం మీపై అటాక్ చేస్తాయి

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



ఇజ్రాయెల్ లోని అమెరికా సైనిక స్థావాలపై జరిగితే తీవ్ర పరిణామాలుంటాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో ట్రంప్ హెచ్చరికలు చేశారు. తమపై దాడికి అమెరికా బలగాలు సాయం చేస్తున్నాయని ఇరాన్ ఆరోపిస్తున్న క్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో...

## దేశంలో నెంబర్ వన్ సీఎం అంటే చంద్రబాబే



- సీఎం చంద్రబాబుపై సినీ నటుడు సుమన్ ప్రశంసలు
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వమే కీలకం అని వెల్లడి
- ఆయన అనుభవం, దార్శనికత రాష్ట్రానికి ఎంతో మేలు అని ఉద్ఘాటన

"చంద్రబాబు ఒక విజనరీ. ఎలాంటి సంక్షోభం వచ్చినా పరిష్కరించగలిగిన సమర్థుడు చంద్రబాబు. దేశంలోనే నెంబర్ వన్ సీఎం ఎవరంటే చంద్రబాబే. దెబ్బతిన్న రాష్ట్రాన్ని చక్కదిద్దాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం... అందుకు ప్రజలు కూడా సహకరించాలి. ఆయనకు కొంత సమయం ఇవ్వాలి. ఏది ముందు చెయ్యాలి, ఏది తర్వాత చెయ్యాలి అనే ప్రాధాన్యతలు ఉంటాయి... మనకు కావాల్సింది ఇప్పుడే జరగాలి అంటే కుదరదు...

వివరాలు 2లో...

## ఇరాన్ అంతు చూసేదాకా కుమారుడి పెళ్లి వాయిదా...

### ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నిర్ణయం

- మరికొన్నిరోజుల్లో అమీత్ యార్డేనీతో నెతన్యాహు కుమారుడు అవ్‌నర్ వివాహం
- ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం
- కుమారుడి వివాహం వాయిదా వేసుకున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



వివరాలు 2లో...

### మాజీ సీఎం విజయ్ రూపానీ

## మృతదేహం గుర్తింపు

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి
- మూడు రోజుల తర్వాత డీఎన్‌ఏ పరీక్ష ద్వారా మృతదేహం గుర్తింపు
- రూపానీ కుటుంబ సభ్యుల డీఎన్‌ఏతో సరిపోలిన నమూనాలు
- మొత్తం 32 మంది మృతుల డీఎన్‌ఏ నమూనాలు సరిపోలినట్లు వెల్లడి
- తీవ్రంగా కాలిపోవడంతో మృతదేహాల గుర్తింపులో జాప్యం

వివరాలు 2లో...



### గోదావరి నదిలో మునిగి

## నలుగురు మృతి.. బాసరలో విషాదం

- హైదరాబాద్ నుంచి బాసర సరస్వతీ మాత దర్శనానికి వెళ్లిన కుటుంబం
- నదిలో స్నానానికి దిగి ఐదుగురు గల్లంతు
- నలుగురి మృతదేహాలు వెలికి తీత.. మరొకరి కోసం గాలింపు



బాసర సరస్వతీ మాత దర్శనానికి వెళ్లిన భక్తులు ప్రమాదవశాత్తూ గోదావరి నదిలో మునిగిపోయారు. స్నానం కోసం నదిలో దిగిన ఐదుగురు గల్లంతయ్యారు. నలుగురి మృతదేహాలను వెలికి తీసిన సహాయక సిబ్బంది.. మరొకరి కోసం నదిలో గాలిస్తున్నారు.

వివరాలు 2లో...

## రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి గిరిరాజ్ విసుర్లు

- ఆయన చైనా, పాక్ లనే నమ్ముతారంటూ ఎద్దేవా
- దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటమే రాహుల్ పని అంటూ ధ్వజం
- కుంభమేళా మృతుల లెక్కలపై రగడ
- యూపీ ప్రభుత్వం వాస్తవాలు దాచిపెట్టిందని రాహుల్ విమర్శ

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఆదివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాకుంభమేళా తొక్కిసలాటలో మరణాల సంఖ్యను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందంటూ రాహుల్ గాంధీ చేసిన విమర్శలపై గిరిరాజ్ సింగ్ మండిపడ్డారు. భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా రాహుల్ గాంధీ పదేపదే విదేశీ వార్తా సంస్థల నివేదికలపై ఆధారపడుతున్నారని ఆయన ఆరోపించారు."రాహుల్ గాంధీ చైనా, పాకిస్థాన్ రాయబార కార్యాలయాలను, బీబీసీ నివేదికలను నమ్ముతారు

వివరాలు 2లో...



## అవార్డుల వేడుకలు మిస్ అవ్వొద్దు



### చిత్ర పరిశ్రమకు దిల్‌రాజు సూచన

హైదరాబాద్: ప్రభుత్వాలు నిర్వహించే సినిమా వేడుకకు తప్పనిసరిగా హాజరుకావాలని చిత్ర పరిశ్రమకు ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు సూచించారు. 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం శనివారం జరిగిన సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పేందుకు దిల్ రాజు తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించారు."తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుక నిన్న గ్రాండ్‌గా జరిగింది. ఆ విషయంలో ఆనందంగా ఉంది. దాని కోసం ఆరు నెలలుగా వర్క్ చేశాం. ఈ పురస్కారాలకు సంబంధించి కొన్ని నియమ, నిబంధనలు ఉన్నాయి. ముందుగా 2024 చిత్రాలకే అవార్డులు ఇవ్వాలన్నది ప్లాన్. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఏడాది నుంచీ ఇస్తే బాగుంటుందని పలువురు సూచించారు.

వివరాలు 2లో...

## రండి... మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి

- ఈ నెల 21న విశాఖలో 'యోగాంధ్ర' కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రజలకు ఆహ్వానం
- యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపు
- కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు



విశాఖలో ఈ నెల 21న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో 5 లక్షల మందితో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో స్పందించారు. "ప్రపంచానికి భారత దేశం ప్రసాదించిన దివ్య వరం%ొ% యోగ. ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షును పెంచే యోగ

వివరాలు 2లో...

# ఎడిటర్ వ్యూ

### రోజా "షో" కు పేకప్ చెప్పేయలనుకుంటున్నారా?

## కేసు రెడీ అవుతుందా?

మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. నగరిలోనే కాకుండా ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజాపై ఇప్పటికే నమోదయిన కేసులను పోలీసులు వేగంగా పరిశీలిస్తున్నారని సమాచారం. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన ఆర్కే రోజా నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కొద్ది రోజులు రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మధ్య కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు చేస్తున్నారు.

**చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని...**

దీంతో ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో చేరిపోయారంటున్నారు.రోజా చేస్తున్న వ్యాఖ్యల పట్ల కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే ఆర్కే రోజాపై నమోదయిన కేసులను పరిశీలించాలని పోలీసులకు ఆదేశాలు పాలకుల నుంచి వెళ్లినట్లు తెలిసింది. మహిళ అయినంత మాత్రాన అవినీతి చేస్తే ఊరుకోవద్దని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో ప్రస్తుతం ఆర్కే రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆమెపై నమోదయిన కేసులను పరిశీలించి నోటీసులు ఇచ్చి విచారణకు కూడా పిలిచేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

**మంత్రిగా ఉన్న సమయంలో...**

ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాలుగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతలు సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు

**కొత్త ప్రభుత్వం రాగానే...**

కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్రా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు ఫైలు దుమ్ము దులుపుతున్నారని తెలిసింది. రెచ్చిపోతున్న రోజాను అడ్డుకట్ట వేయడానికి కేసు నమోదు చేసి విచారించడం మినహా మరొక మార్గం లేదని భావించి ఆ దిశగా చర్యలకు దిగుతున్నట్లు తెలిసింది. మరి ఆర్కే రోజా కేసులను తట్టుకుని ఎలా బయటపడతారన్నది చూడాల్సిందే.

# ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి

- మొదటి పేజీ తరువాయి

పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు.

ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ఇరాన్ అంతు చూసేదాకా కుమారుడి పెళ్లి వాయిదా...

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన ప్రస్తుత పరిస్థితుల్లో, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కుమారుడి వివాహ వేడుకను వాయిదా వేసుకున్నారు. ఇజ్రాయెల్ సైనిక దళాలు (ఐడీఎఫ్) గాజాపై దాడులు కొనసాగిస్తుండటం, అదే సమయంలో ఇరాన్‌తో ప్రత్యక్ష ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

నెతన్యాహు కుమారుడు అవ్‌నర్ నెతన్యాహు, అమీత్ యార్డేనీల వివాహం మరికొన్ని రోజుల్లో జరగాల్సి ఉంది. ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు నెతన్యాహు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అయితే, ఇటీవల ఇరాన్‌లోని కొన్ని సైనిక స్థావరాలు, అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఐడీఎఫ్ దాడులు నిర్వహించింది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులకు దిగింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ప్రధాని నెతన్యాహు తన కుమారుడి పెళ్లిని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నారు.మరోవైపు, గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్య ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు కుమారుడి వివాహ విషయం చర్చనీయాంశంగా మారింది. గాజాలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, ప్రధాని ఇంట్లో వివాహ వేడుకలు నిర్వహించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ విమర్శలు కూడా పెళ్లి వాయిదా నిర్ణయానికి ఒక కారణంగా ఉండవచ్చని కొన్ని వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడులతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. ఇరాన్‌లోని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయం, ఎస్‌పీఎన్‌డీ అణు ప్రాజెక్టు ప్రధాన కార్యాలయంపై

దాడులు చేసినట్లు ఐడీఎఫ్ తమ 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. ఈ దాడుల సమయంలో ఇజ్రాయెల్‌లోని అనేక నగరాల్లో సైరన్లు మోగడంతో లక్షలాది మంది ప్రజలు భయంతో షెల్టర్లలో తలదాచుకున్నారని కూడా తెలిపింది. మరోవైపు, ఇజ్రాయెల్‌పై తాము ఒక అత్యాధునిక క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ తాజాగా ప్రకటించడం గమనార్హం. పశ్చిమాసియాలో నెలకొన్న ఈ యుద్ధ వాతావరణం ఎటు దారితీస్తుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

- మొదటి పేజీ తరువాయి

విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది" అంటూ ఎద్దేవా చేశారు.

# రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి గిరిరాజ్ విసుర్లు

- మొదటి పేజీ తరువాయి

కానీ, సొంత దేశాన్ని నమ్మరు. ఇదే రాహుల్ గాంధీ విశ్వసనీయతకు నిదర్శనం" అంటూ గిరిరాజ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్టుకు ఆయన ఈ విధంగా స్పందించారు. "ఆపరేషన్ సిందూర్ అయినా, ఏదైనా బీబీసీ కథనం అయినా, ఆయన ఎప్పుడూ భారతదేశానికి వ్యతిరేకంగానే మాట్లాడతారు. దేశానికి వ్యతిరేకంగానే మాట్లాడాలని ఆయన శపథం చేసినట్లుంది" అని గిరిరాజ్ సింగ్ అన్నారు.మహాకుంభమేళా తొక్కిసలాటలో మరణించిన వారి వాస్తవ సంఖ్యను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దాచిపెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తూ బీబీసీ నివేదికను ఉటంకించారు. "కుంభమేళా తొక్కిసలాటలో మరణాల సంఖ్యను దాచిపెట్టినట్లు బీబీసీ నివేదిక వెల్లడించింది. కొవిడ్ సమయంలో లాగే, పేదల మృతదేహాలను గణాంకాల నుంచి తొలగించారు. ప్రతి పెద్ద రైలు ప్రమాదం తర్వాత నిజాన్ని తొక్కిపెట్టినట్లే ఇప్పుడూ జరుగుతోంది" అని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ఇదే బీజేపీ నమూనా %-% పేదలను లెక్కించకపోతే, జవాబుదారీతనం కూడా ఉండదు!" అని ఆయన విమర్శించారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. సున్నితమైన విషయాలను రాజకీయం చేస్తున్నారని, దేశీయ సంస్థల కంటే విదేశీ మీడియాను నమ్ముతున్నారని పలువురు నేతలు ఆరోపించారు. ఇదిలా ఉండగా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా రాహుల్ గాంధీ ఆరోపణలను సమర్థించారు. అదే బీబీసీ నివేదికను ప్రస్తావిస్తూ, తొక్కిసలాటలో మరణించిన వారి వాస్తవ సంఖ్యను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దాచిపెట్టిందని ఆయన ఆరోపించారు. గణాంకాలను తారుమారు చేసేవారిని ప్రజలు నమ్మరని, ఎవరినీ పేరు పెట్టి ప్రస్తావించకుండా ఆయన వ్యాఖ్యానించారు.

# గోదావరి నదిలో మునిగి నలుగురు మృతి.. బాసరలో విషాదం

- మొదటి పేజీ తరువాయి

నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రం వద్ద ఆదివారం ఉదయం ఈ విషాదం చోటుచేసుకుంది.నదిలో స్నానానికి దిగిన భక్తులు గల్లంతవడం చూసి అక్కడున్న వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన నది వద్దకు చేరుకున్న పోలీసులు.. గజ ఈతగాళ్లతో రెస్క్యూ చేపట్టారు. స్థానిక అధికారులు కూడా అక్కడికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లు నలుగురి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. గల్లంతైన మరొకరి కోసం ఇంకా గాలిస్తున్నారు. కాగా, మృతులంతా హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ వాసులని, అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని అధికారులు తెలిపారు.

# అవార్డుల వేడుకలు మిస్ అవ్వొద్దు

- మొదటి పేజీ తరువాయి

ఆ మేరకు ఓ కమిటీ ఏర్పాటైంది. 2014 నుంచి 2023 వరకూ ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం కష్టమైన పని. వేడుకలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సీఎం ఒక గంట కేటాయించారు. కానీ, ప్రోగ్రామ్ ప్లానింగ్ నాలుగున్నర గంటలుగా ఉంది. అందుకే రేవంత్ గారు వేడుకకు వచ్చాక.. పరిస్థితి వివరించి, ఇంకా ఎక్కువ సమయం ఉండాలని వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశా. 'ఎంతసేపు ఉండాలి?' అని అడిగారు. పూర్తయ్యే వరకూ ఉంటే చాలా హ్యాపీ సర్ అని చెప్పా. అలా 2:15 గంటల పాటు అక్కడ ఉన్నారు. సీఎం చేతుల మీదుగా అవార్డులను అందుకున్న వారంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఈ పురస్కారాల వేడుక విషయంలో మాకు మార్గనిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు"

"త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులు ఇస్తుంది. ప్రభుత్వం నుంచి అవార్డులు వస్తున్నాయంటే.. చాలా జాగ్రత్తగా వాటిని స్వీకరించాలి. ఎక్కడున్నా, షూటింగ్‌తో బిజీగా ఉన్నా రావాలి. ప్రభుత్వంతో

ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వారందరిదీ. ఇకపై ప్రభుత్వం తరఫున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు.. మీ డైరీల్లో నోట్ చేసుకుని, మీకు వచ్చిన అవార్డు తప్పకుండా స్వీకరించండి. చిత్ర పరిశ్రమకు ఇది నా విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని అనుకుంటున్నా" అని పేర్కొన్నారు. వేడుకకు హాజరై, విజయవంతం చేసిన వారందరికీ ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ ధన్యవాదాలు తెలిపారు.

# రండి... మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి

- మొదటి పేజీ తరువాయి

మన జీవన విధానం కావాలి. ఈ నెల 21న విశాఖపట్నంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. రండి%ా% మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి. యోగాను జీవితంలో భాగం చేసుకుందాం%ా% ఆరోగ్యంగా జీవిద్దాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

"ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో మన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు పాల్గొంటున్నారు. రికార్డు స్థాయిలో నిర్వహించే ఈ వేడుకను విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. యోగా వ్యాయామం మాత్రమే కాదు మన జీవన విధానం అని చాటిచెప్పండి" అని నారా లోకేశ్ వివరించారు.

# మాజీ సీఎం విజయ్ రూపానీ మృతదేహం గుర్తింపు

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర విమాన ప్రమాదంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటన జరిగిన మూడు రోజుల అనంతరం, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు ధృవీకరించారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఆయన భౌతికకాయాన్ని నిర్ధారించినట్లు గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ వెల్లడించారు.

విజయ్ రూపానీ కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన నమూనాలతో, ప్రమాద స్థలంలో లభ్యమైన ఓ మృతదేహం డీఎన్ఏ సరిపోలిందని, దీంతో అది రూపానీదేనని నిర్ధారించుకున్నామని సంఘ్వీ తెలిపారు. అనంతరం ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.ఈ విమాన ప్రమాదం అత్యంత తీవ్రమైనది కావడంతో అనేక మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. దీంతో మృతుల గుర్తింపు ప్రక్రియ సవాలుగా మారింది. ఇప్పటివరకు మొత్తం 32 మంది మృతుల డీఎన్ఏ నమూనాలు వారి కుటుంబ సభ్యుల జన్యు నమూనాలతో సరిపోలినట్లు అధికారులు తెలిపారు. గుర్తింపు ప్రక్రియ పూర్తయిన వెంటనే మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగిస్తున్నారు. డీఎన్ఏ పరీక్షలకు సమయం పడుతుండటంతో మృతదేహాల గుర్తింపులో కొంత జాప్యం జరుగుతోందని వైద్యులు వివరించారు. ఈ నెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ తీసుకున్న నిమిషాల వ్యవధిలోనే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 274 మంది వరకు మరణించారు.

# దాడులు చేస్తే..అమెరికా ఫోర్స్ మొత్తం మీపై అటాక్ చేస్తాయి

- మొదటి పేజీ తరువాయి

ఏ రూపంలోనైనా అమెరికాపై దాడి చేస్తే అమెరికా సాయుధ దళాల పూర్తి బలం,శక్తి ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో దాడి చేస్తుందని అన్నారు. ఇటీవల ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో అమెరికా ప్రమేయాన్ని ఆయన ఖండించినప్పటికీ ఇజ్రాయెల్‌కు తన మద్దతును స్పష్టం చేశారు. ఇరాన్ మరింత దూకుడుగా వెళ్లొద్దని హెచ్చరించారు. ఇరాన్ దాడి చేస్తూనే ఉంటే పరిస్థితి మరింత దిగజారిపోతుందన్నారు. ఈ రక్తపాత వివాదాన్ని ముగించడానికి ఇరాన్ ,ఇజ్రాయెల్ మధ్య సులభంగా ఒక ఒప్పందం కుదరవచ్చని కూడా ట్రంప్ అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి ఇరాన్ పై ఇజ్రాయెట్ భారీ ఎత్తున క్షిపణి దాడులు చేసింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ కు సాయం చేస్తుందని అమెరికాతో ఆరో దఫా చర్చలు ఇరాన్ రద్దు చేసుకుంది. ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్ లో ఈ విషయంపై స్పందించారు. అయినప్పటికీ ఇరాన్,ఇజ్రాయెల్ మధ్య సులభంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుని ఈ వివాదాన్ని ముగించగలనని పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం(జూన్15) ఇరాన్‌ను అమెరికా ఆస్తులపై ప్రతీకారం తీర్చుకోవద్దని హెచ్చరించారు. ఇరాన్ మనపై ఏ విధంగానైనా, రూపంలోనైనా దాడి చేస్తే, అమెరికా సాయుధ దళాల పూర్తి బలం ,శక్తి ఇంతకు ముందు ఎన్నడూ చూడని స్థాయిలో మీపైకి వస్తుంది" అని ట్రంప్ ట్రూత్ సోషల్ రాశారు. ఇజ్రాయెల్ శనివారం టెహ్రాన్‌లోని ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. అంతేకాదు ఇరాన్‌లోని బుషెహర్ ప్రావిన్స్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద సహజ వాయువు ప్రాసెసింగ్ యూనిట్‌ను దాడి చేసిన క్రమంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతీకారంగా ఇజ్రాయెల్ నగరాలైన తామ్రా, బాట్ యామ్,రెహోవోట్‌లలో కనీసం పది మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. తామ్రాలో నలుగురు మరణించగా, బాట్ యామ్‌లో ఆరుగురు మరణించినట్లు రిపోర్ట్స్ చెబుతున్నాయి.

ఇరాన్ అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలు ,ఉన్నత సైనిక అధికారులను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్‌కు ప్రతిస్పందనగా.. టెహ్రాన్ ఆపరేషన్ ట్రూ ప్రామిస్ 3ని ప్రారంభించింది. ఇరాన్ దాడులు శనివారం రాత్రి ప్రారంభమై తెల్లవారుజామున కొనసాగాయి.మరోవైపు ఇజ్రాయెల్ టెహ్రాన్ పై బాంబులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ క్షిపణి దాడుల్లో 29 మంది పిల్లలు సహా కనీసం 60 మంది మరణించారని ఇరాన్ అధికారులు తెలిపారు. ఉత్తర ఇజ్రాయెల్‌లోని ఒక ఇంటి సమీపంలో జరిగిన దాడిలో ముగ్గురు మహిళలు మరణించగా పది మంది గాయపడ్డారు.

దీనికి ప్రతిస్పందనగా టెహ్రాన్ ఇజ్రాయెల్‌పై కొత్త క్షిపణుల దాడి చేసింది. ఇజ్రాయెల్ పై ఇరానియన్ క్షిపణులు జరిపిన దాడిలో గలిలీ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనంలో ధ్వసమైంది. నలుగురు మృతిచెందారు.

ఇరాన్, ఇజ్రాయెల్ దాడులు, ప్రతీకార దాడుల క్రమంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ లోని అమెరికా సైనిక స్థావాలపై జరిగితే తీవ్ర పరిణామాలుంటాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో ట్రంప్ హెచ్చరికలు చేశారు. తమపై దాడికి అమెరికా బలగాలు సాయం చేస్తున్నాయని ఇరాన్ ఆరోపిస్తున్న క్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఏ రూపంలోనైనా అమెరికాపై దాడి చేస్తే అమెరికా సాయుధ దళాల పూర్తి బలం,శక్తి ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో దాడి చేస్తుందని అన్నారు.

# దేశంలో నెంబర్ వన్ సీఎం అంటే చంద్రబాబే

- మొదటి పేజీ తరువాయి

అందుకోసం వేచిచూడాలి. చంద్రబాబు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. హైదరాబాద్ ను ఆయన అభివృద్ధి చేసిన తీరు అందుకు నిదర్శనం. ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ వచ్చారు... కాదనడంలేదు... కానీ హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి నిర్మాణాలతో ఒక ఆర్కిటెక్చర్ మ్యాప్ ను ఏర్పాటు చేసింది మాత్రం చంద్రబాబే. ఇవాళ ఏపీ అభివృద్ధి అంటే ఒక పరీక్ష వంటిది. దాదాపు ఎడారి వంటి ప్రాంతాన్ని సుభిక్షంగా తయారుచేయాలంటే ఆయనకు సమయం ఇవ్వాలి... మనమందరం సహకరించాలి. మనుషులు అన్న తర్వాత తప్పులు ఉంటాయి.. ఎవరూ పర్ఫెక్ట్ కాదు. అయితే ఆ తప్పు పెద్దదా, చిన్నదా అనేది చూడాలి. పెద్ద తప్పు అయితే మాట్లాడాలి, చిన్న తప్పు అయితే పట్టించుకోకూడదు. గత ప్రభుత్వం తప్పులు చేయలేదా? వాళ్లు కొన్ని మంచి పనులు చేశారు, కొంత చెడు కూడా జరిగింది. మనకు మోదీ గారి సహకారం ఉంది. ఆయన అండను వీలైనంతగా ఉపయోగించుకోవాలి" అని సుమన్ పేర్కొన్నారు.





## పాములేరు వాగులో గల్లంతైన మృతదేహాలు లభ్యం..

**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూన్15:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం పాములేరు వాగులో శనివారం గల్లంతయిన విజయవాడకు చెందిన సాదిష్,రవితేజ,ఇద్దరి యువకుల మృతదేహాలు ఆదివారం లభ్యమయ్యాయని మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ తెలిపారు.సీఐ మాట్లాడుతూ... శనివారం గల్లంతైన యువకుల కోసం ఎన్డిఆర్ఎఫ్ బృందాలు,అగ్నిమాపక సిబ్బంది,పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు గాలింపు చర్యలు చేపట్టడంతో మృతదేహాలు లభ్యమయ్యాయి అని,మృతదేహాలను పంచనామా నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలియజేశారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు


# జోరుగా మాంసం అమ్మకాలు...
## కానరాని నిబంధనలు...

- దుకాణాల వద్ద కనీస శుభ్రత పాటించని వ్యాపారులు
- ప్రజారోగ్యంతో మాంసం దుకాణదారుల చెలగాటం
- నిబంధనలు బేఖాతరు చేస్తూ అమ్మకాలు
- అటువైపు కన్నెత్తి చూడని అధికారులు







**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 15 :** మండల కేంద్రం ప్రత్తిపాడులో మాంసం దుకాణాల వద్ద కనీస నిబంధనలు పాటించకుండా మాంసం అమ్మకాలను వ్యాపారులు కొన సాగిస్తున్నారు. కనీస ఆహార భద్రతా నియమాలు పాటించకుండా దుకాణదారులు మాంసం విక్ర యాలను యదేచ్ఛగా సాగిస్తున్నారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం లేకపోలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాల వద్ద అపరిశుభ్రత కారణంగా పలు రోగాలు వచ్చే అవకాశాలు లేకపోలేదు. దుకాణదారులు మాంసం విక్రయాలు జరపడం ద్వారా ఆదాయం పొందడమే కాకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కనీస శుభ్రత మరియు నాణ్యత ప్రమాణాలను పాటించి ఆహార భద్రత నియమాలను పాటిస్తూ మాంసం విక్రయాలు కొనసాగించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ మరియు ఆహార భద్రత అధికారులు దృష్టి సారించి ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి హాని కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వాడపల్లి వెంకన్న సన్నిధిలో..
### కోనసీమ జిల్లా కలెక్టర్ రావిలా మహేష్ కుమార్ దంపతులు,
### వకుళ మాత అన్నదాన భవననిర్మానికి విరాళం ఇచ్చిన భక్తులు







**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 15** కోనసీమ తిరుమల క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైయున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది గా భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం స్వామివారి దర్శించుకోవడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిలా మహేష్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి ఆలయ సన్నిధిలో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు పాల్గొన్నారు. స్వామివారి ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి కొత్తపేట గ్రామానికి చెందిన నేదునూరి సూర్యనారాయణ అనంత లక్ష్మి సత్యవతి దంపతులు 1,00,000 రూ, రూపాయలు విరాళంగా అందించారు.

వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ సూపరిండెంట్ ఇ. రాంబాబు స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,జూన్ 15:** రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో రంపచోడవరం శివారులోని సిరిగిందలపాడు లో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిభిరం లో రామకృష్ణ మిషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయనంద జీ మహారాజ్ పాల్గొని వైద్య శిబిరాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ వైద్య శిభిరం లో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ పోతుల రామారావు, డాక్టర్ దాసరి ఉమమహేష్. డాక్టర్ రాయుడు శ్రీనివాస్ పాల్గొని సుమారు 100మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అవసరం అయిన వారికి 38మందికి రక్తపరీక్షలు, ఒకరికి థైరాయిడ్ పరీక్షలు, ఆరుగురికి ఫిజియథెరపీ లు ఒకరికి ఇ.సి.జి లు, చేసినట్లు స్వామీజి తెలిపారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు. ఈ వైద్య శిభిరం లో గుండె వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ పోతుల రామారావు రక్త పోటు,మధుమేహం గుండె జబ్బులు పై, రోగులకు అవగాహన కల్పించారు .రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయనంద జీ మహారాజ్ మరియు క్యాంప్ కో – ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం
## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు







**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 15** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటునుండి రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం రాజవరం, వద్దుపర్రు,అంకంపాలెం, గ్రామాలలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,ఆదివారం నూతన పనులకు శ్రీకారం చేశారు. రాజవరం గ్రామంలో 6.75 లక్షల రూపాయలతో సిసి రోడ్ డ్రైన్ పనులను ప్రారంభించి. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వద్దుబూరు నీటి సంఘ పరిధిలో రాజవరం వద్ద అంకంపాలెం ఛానల్ కు 9.87 లక్షలతో తలపెట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట బిజెపి కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, గ్రామ సర్పంచ్ జానమంగయమ్మ వీరాంజనేయులు,మండల టిడిపి నాయకులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ), ముల్లపూడి భాస్కరరావు, కాయల జగన్నాథరావు, బీసీ నాయకులు చిటికెన సత్యనారాయణ, ఎంపీడీవో బి కె ఎస్ ఎస్ వెంకట రామన్ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# చినుకు పడితే రోడ్లుమరీ అధ్వానం
## ఎక్కడ రోడ్డు ఉందో ఎక్కడ గొయ్యి ఉందో తెలియని పరిస్థితి

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 15:** చిన్నపాటి వర్షానికి కూడా సీతానగరం మండలంలో పులు రోడ్లు చాలా అధ్వానంగా తయారవుతుంది ఇప్పటికీ మండలంలో రోడ్లు శిథిల వ్యవస్థకు చేరి ప్రయాణికులకు నరకయాతనగాఉండగా ఇప్పుడు వర్షాలు పడుతుండడంతో ఎక్కడ రోడ్డు ఉందో ఎక్కడ గొయ్యి ఉందో తెలియని పరిస్థితి తయారైంది. రోడ్డు ప్రక్కనే డ్రైనేజీ సదుపాయాలు లేకపోవడం వలన వర్షం నీరు రోడ్డుమీద నిలువ ఉండడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు కొన్ని బైకులు మధ్యలో ఆగిపోవడంతో ఇబ్బంది పడ్డారు, ఈ రోడ్డు ఇప్పుడు పూర్తి అవుతాయోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు, వేసవికాలంలో పోయింది వర్షాలు పడుతుండడంతో రోడ్డు నిర్మాణానికి ఇంకా ఎంతకాలం పడుతుందోనని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు తగిన శ్రద్ధ తీసుకోవాలని పలువులు కోరుతున్నారు.

# రెండు బైకులు ఢీ నలుగురికి గాయాలు





**వై రామవరం,పెన్ పవర్, జూన్ 15 :** ఆదివారం సాయంత్రం ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ కొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో పనసల పాలెం చవిటి దిబ్బల గ్రామాల మధ్యలో పనస చెట్టు మలుపు వద్ద రెండు బైకులు ఢీకొన్నాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, ఇద్దరికీ స్వల్ప గాయాల అయ్యాయి అని తెలిపారు. అంబులెన్స్ లో ఇద్దర్నీ వై రామవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మిగిలిన ఇద్దరినీ చవిటి దిబ్బల ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ని తరలించారు అని తెలిపారు. ప్రమాదానికి గురి అయిన యువకులు అడ్డతీగల, పి ఎర్రగొండ గ్రామాలకు చెందిన వారని తెలిపారు. ఇదే ప్రదేశంలో నెల రోజులలో నాలుగు యాక్సిడెంట్లు అయ్యాయని అంటున్నారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేశవ స్వామి మాస కళ్యాణ మహోత్సవం

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈవో వి. వెంకట రమణమూర్తి

ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 15

ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అతి పురాతణం మైన దేవాలయ శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి దేవాలయం సన్నిధి లో ఆదివారం వేకువజామున మేలుకొలుపు సేవ అలంకరణోత్సవం సుప్రభాత సేవ, ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు,అత్యంత వైభవం గా నిర్వహించారు. జగన్మోహిని కేశవ స్వామి శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం లో



ఆలయ కార్య నిర్వహణ అధికారి వి. వెంకట రమణమూర్తి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.తదుపరి మాస కళ్యాణం 25.07.13 అది వారం జరుగునన్ని మాస కళ్యాణం లో పాల్గొనే భక్తులకు వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీయానాం, ఆరోగ్యం, వ్యాపారం మొదలగు కోరికల నెరవేరుతాయని, నేరుగా పాల్గొనలేని భక్తులు o91 99113 34733 నంబరునకు సంప్రదించి ఆన్లైన్ ద్వారా 750 రూ, చెల్లించి పూజనందు పాల్గొనవచ్చును. ప్రసాదం పోస్టు ద్వారా పంపించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి వి. వెంకటరమణమూర్తి తెలిపారు.

# అంబేద్కర్ యూత్ అధ్యక్షులుగా దార మనోజ్ కుమార్

జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జూన్ 15





జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ అధ్యక్షులుగా దారా మనోజ్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం జీలుగుమిల్లి ఎస్సీ కాలనీ రామాలయం వద్ద అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎన్నికలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఎన్నికలు చేపట్టారు. అధ్యక్షులుగా పోటీ చేసిన ధార మనోజ్ కుమార్ కి 127 ఓట్లు, గుమ్మల్ల నాగ దుర్గారావు కి 53 ఓట్లు వచ్చాయి. అంబేద్కర్ యూత్ నూతన అధ్యక్షులు దార మనోజ్ కుమార్ మాట్లాడుతూ కాలనీకి ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటుకు కృషి, అంబేద్కర్ యూత్ మంచినీటి వాటర్ ట్యాంకుకు కృషి చేస్తానని అన్నారు. అంబేద్కర్ యూత్ తరపున సభ్యత్వం కట్టించి అంబేద్కర్ యువసేన మీద బ్యాంకు ఎకౌంటు తెరవడం జరుగుతుందని తెలిపారు. జీలుగుమిల్లి ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అంబేద్కర్ యూత్ అభివృద్ధికి తన సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు అంబేద్కర్ విగ్రహం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు, సౌండ్ బాక్స్ లు ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. నూతన అధ్యక్షులు దార మనోజ్ కి జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొంతు రామారావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద లు బొంతు వెంకటేశ్వరరావు, బొంతు భద్రం, సీనియర్ జర్నలిస్టు బొంతు రామకృష్ణ, తలారి సతీష్, సిరి శెట్టి రాఘవులు, ముంగా మురిగి ప్రభాకర్, చేబత్తిన శ్రీను, పోతురాజు వెంకటేశ్వరరావు, వాసబత్తుల గంగాధర్, ఫోనుకుమాటి సాయి, దేవ లక్ష్మణ్, తదితర గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పరావు మాష్టారుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ 2025 అవార్డు




అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 15

హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో జరిగిన కార్యక్రమం లోతెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి ఆధ్వర్యంలో ఏవి అప్పారావు మాస్టారికి "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ 2025 అవార్డు" ప్రదానంజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీ మధుసూదన స్వామి , తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ మెంబర్ డా టీ వీ అశోక్ కుమార్, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, శ్రీమతి పరిమళ , అంజనీ దేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాస్టారిని కోనసీమ డీఈవో డాక్టర్ సలీం భాషా పి .గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం డివైఇఓ గుబ్బల సూర్య ప్రకాశం, కొత్తపేట డివైఈఓ రామలక్ష్మణరావు, అంబాజీపేట మండల విద్యాధికారులు వెంకటేశ్వరరావు, మోకా ప్రకాశ్, తొండవరం హెచ్ఎం పి.వి.కేశవాచార్యులు, అమలాపురం ఎంఈఓ దుర్గా దేవి, అంబాజీపేట జడ్పిటిసి బూడిద వరలక్ష్మి తదితరులు అభినందించారు.

# తాడేపల్లిగూడెం లోబిజెపి వికసిత్ భారత్ ప్రతిజ్ఞ

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 15:

వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయం లో ప్రతిజ్ఞ నిర్వహించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమాభివృద్ధి కార్యక్రమానికి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమశంకర రావు ఆధ్వర్యంలో వికసిత భారత్ కార్యక్రమం పట్టణ బిజెపి కార్యాలయంలో చేశారు. బిజెపి పట్టణఉపాధ్యక్షులు దొంతుకుర్తిశ్రీనివాస్ బిజెపి నాయకులు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కాంగ్రెస్, యు పి ఏ ప్రభుత్వాల హయాంలో సాధించలేని అభివృద్ధి నరేంద్ర మోడీ ప్రభుత్వాలో జరిగిందన్నారు. 2047 నాటికీ స్వతంత్ర శతాబ్ది నాటికీ ప్రపంచంలో ఆర్థిక, సామాజిక గా ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిచేందుకు కార్యాచరణను నరేంద్ర మోడీ ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తున్నాదన్నారు. ప్రతి కార్యకర్త దీనిలో భాగస్వాములయి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మిమాట్లాడుతూ 11 ఏళ్ల నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లోనూ విశేషాలు సాధించి%శీ%దన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. బిజెపి గూడెం పట్టణ ఉపాధ్యక్షులు దొంతుకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు కృషి



చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బిజెపి నాయకులు ప్రతిజ్ఞ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ , పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, గరగ ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు దొంతకుర్తి శ్రీనివాస్ కార్యదర్శిలు కసిరెడ్డి నాగ దుర్గ సామినేని వెంకట రంగారావు , యర్నాల సూరిబాబు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి, 2వార్డు ఇంచార్జి గోకా మహాలక్ష్మి, సన్నిధి లక్ష్మీ దుర్గ, పెంటపాడు మండలబిజెపి ప్రధాన కార్యదర్శి ఈమ్మంది శీను, రూరల్ మండలం బండీ శ్రీను పట్టణ యవమోర్చ నాయకులు కంచర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేస్ ఛేదించిన పోలీస్

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 15:

ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసును 24 గంటల్లో పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు చేధించారు.అధునాతన సాంకేతికత ఆధారంగా ఇద్దరు బాలికలు చెన్నైలో ఉన్నట్లు గుర్తించి, క్షేమంగా వారి తల్లిదండ్రులకు తాడేపల్లిగూడెం రూరల్ పోలీసులు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 13వ తేదీ ఉదయం తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్లో ఒక తల్లి తన కుమార్తెతో పాటు తన ఇంటి ఎదురుగా ఉన్న మరో బాలిక ఈనెల 12వ తేదీ రాత్రి నుండి జూన్ 13వ తేదీ తెల్లవారుజామున లోగా ఇంటి నుండి వెళ్లిపోయారని ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు పై స్పందించిన రూరల్ ఎస్సై జె.వి.ఎన్ ప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.కేసు సున్నితత్వం దృష్ట్యా జిల్లా ఎస్పీ శఅద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం రూరల్ సీఐ ఎ.రమేష్, ఎస్సై జె.వి.ఎన్ ప్రసాద్, తాడేపల్లిగూడెం టౌన్ సిఐ ఆదిప్రసాద్, పెంటపాడు ఎస్సై స్వామితో కూడిన ప్రత్యేక బృందం ఏర్పాటు అయ్యారు. సీసీ కెమెరా ఫుటేజీ, అదృశ్యమైన ఇరువురి బాలికల ఫోన్ కాల్ డేటా రికార్డులు, వారి స్నేహితుల ఫోన్ కాల్ డేటా రికార్డులను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సాంకేతిక ఆధారాల సహాయంతో 24 గంటల్లోపే బాలికలు చెన్నైలో ఉన్నట్లు పోలీస్ బృందం గుర్తించింది. దీంతో కనిపించకుండా పోయిన బాలికలను పట్టుకుని క్షేమంగా వారిని తాడేపల్లిగూడెం తీసుకొచ్చారు. ప్రాథమిక దర్యాప్తులో బాలికలకు బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నారని, వారు స్నాప్‌చాట్ ద్వారా తరచూ మాట్లాడుకునేవా రని తెలిసింది. వీరంతా చెన్నై వెళ్లి అక్కడ పని చేసుకుంటూ, పెళ్లి చేసుకోవాలని భావించినట్లు తెలిసింది. దీనిపై బాధితుల వాంగ్మూలాల ఆధారంగా, కేసు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. పిల్లలను చెడు ప్రభావాల నుండి కాపాడటానికి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, సమాజంలోని చెడు పరిస్థితులపై వారికి అవగాహన కల్పించాలని, పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించకపోతే, వారికి ఏదైనా జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పిల్లలకు సెల్ ఫోన్‌లను వీలైనంత దూరంగా ఉంచాలని, ఒకవేళ ఇవ్వాల్సి వస్తే, వారు వాటిని దేనికి ఉపయోగిస్తున్నారో పర్యవేక్షించాలని సూచించారు. మైనర్ బాలికలు మిస్సింగ్ అయిన 24 గంటల్లో వారిని పట్టుకుని తాడేపల్లిగూడెం చర్చి తల్లిదండ్రులకు అప్పగించినతాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, తాడేపల్లిగూడెం రూరల్ ఇన్స్పెక్టర్ ఏ.రమేష్, ఎస్సై జె.వి.ఎన్ ప్రసాద్, తాడేపల్లిగూడెం టౌన్ ఇన్స్పెక్టర్ ఆదిప్రసాద్, ఎస్సై బాదం శ్రీనివాస్, పెంటపాడు ఎస్సై కె.సిహెచ్ స్వామి, అత్తిలి ఎస్సై పి.ప్రేమ రాజును జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ప్రత్యేకంగా అభినందించారు.

# పరివర్తనలో పితృదినోత్సవ వేడుకలు



కాకినాడ.పెన్ పవర్ జూన్ 15 :

కాకినాడ పరివర్తన వీధి బాలల వసతిగృహంలో ప్రపంచ పితృ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసతిగృహ నిర్వాహకులు వక్కలంక రామకృష్ణకు బాలబాలికలు పితృదినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడ పుట్టామో తెలియని తమను వక్కలంక రామకృష్ణ తండ్రిలా అక్కున చేర్చుకుని ఆదరిస్తూ,విద్యాబుద్ధులు నేర్పిస్తూ సమాజంలో క్రమశిక్షణ కలిగిన పౌరులుగా స్థానం కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా బాలలంతా ఏర్పాటు చేసిన కేకు రామకృష్ణ కోసి వారికి తినిపించారు.రామకృష్ణ మాట్లాడుతూ అనాదరణకు గురైన బాలలు గల ఒక పెద్ద కుటుంబానికి తాను తండ్రినని చెప్పారు. నా పరివర్తన పిల్లలకు ఎందరో సహాయసహకారాలు అందిస్తు తండ్రిలా ఆదరిస్తున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు. తన భార్య సహకారాన్ని ఎప్పటికీ మరువలేనిదని సంతోషం వ్యక్తంచేశారు.

# పేకాట శిబిరంపై దాడి

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 15:

జగ్గంపేట జగన్న కాలనీ శివారులో పేకాట ఆడుతున్నట్లు జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ కు వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 5100 స్వాధీనం చేసుకున్నారు. అలాగే గోవిందపురం గ్రామంలో పేకాట రాయుళ్లు మీద దాడి చేసి ఇద్దరు పేకాట రాయుళ్లు ను అరెస్ట్ సేసి రూ.3200 స్వాధీనం చేసుకున్నారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో కోడి పందాల నిర్వహణకు ప్రయత్నం చేస్తున్నారనే సమాచారం మీద జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన బాబు అను ఆసామిని, పెద్దాపురం మండలం జె.తిమ్మాపురం గ్రామానికి చెందిన యేసు అను ఆసామీ మీద బౌండ్ ఓవర్ కేసులు నమోదు చేశారు. గూడ్స్ ఆటోలో అనేక మందిని ఎక్కించుకొని ప్రమాద కరంగా వాహనం నడు పుతున్న ఆటో మీద కేసు నమోదు చేశారు.




# కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వైసీపీ కరదీపిక ఆవిష్కరణ

కాకినాడ.పెన్ పవర్ జూన్ 15 :

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై కరదీపిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నగర వైసీపీ కార్యాలయంలో జరిగింది. కాకినాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా,పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం, కాకినాడ పార్లమెంటు మాజీ సభ్యురాలు వంగా గీత, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరి చంద్రకళ దీప్తి, కాకినాడ సిటి వైఎస్ఆర్ సిపి సిటీ ప్రెసిడె%శీ%టు సుంకర



శివ ప్రసన్న, ముద్రగడ గిరి,మాజీ ఎం.ఎల్.సి శివకుమారి,మాజీమంత్రి తోట నరసింహం, కాకినాడ రూరల్ అధికార ప్రతినిధి అనసూరి ప్రభాకర్, సిటి అధికార ప్రతినిధి సుంకర విధ్యాసాగర్,కాకినాడ సిటి మున్సిఫల్ మాజీ మేయర్ సరోజ , వైఎస్ఆర్ సిపి నాయకులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు ,సీనియర్ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంపీ సానా కార్యాలయంలో ఘనంగా యోగా దినోత్సవం




కాకినాడ.పెన్ పవర్ జూన్ 15 :

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజ్యసభ సభ్యులు కాకినాడలోని సానా సతీష్ బాబు కార్యాలయంలో 250 మందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు ఆయుష్ హాస్పిటల్ డాక్టర్ సయ్యద్, జేఎన్టీయూ యోగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధ, యోగాచారి చిట్టూరి చిట్టి బాబు, యోగా గురు వీర బాబు, డీఎస్ఏ కోచ్ రాజు, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస రావు,సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్,సీనియర్ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వర్లు, ఆనంద్ న్యూటన్,ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి,పి ఏ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి

## వ్యవసాయాధికారి

కాజులూరు, పెన్ పవర్,జూన్ 15:

అన్నదాత సుఖీభవ పథకం యొక్క ప్రయోజనాలు పొందాలంటే రైతులందరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ సూచించారు.ఆదివారం గొల్లపాలెం రైతు సేవా కేంద్రంలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామ స్థాయిలోని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ-కేవైసీ ప్రక్రియను నిర్వహిస్తు న్నారని, రైతులు ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకం, సెల్ ఫోన్ నెంబర్ తో హాజరై వేలిముద్రల ద్వారా నమోదును పూర్తిచేయాలని తెలిపారు.ప్రస్తుతం గ్రామానికి దూరంగా ఉన్నా లేదా పొలాల్లో ఉండే రైతులు తమకు సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఈ-కేవైసీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో అన్నదాత సుఖీభవ పథకం నుండి వచ్చే నిధులు పొందడంలో ఆలస్యం లేదా ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గొల్లపాలెం రైతు సేవా కేంద్రం విఏఏ వనుం శ్రీ రమ్య, శలపాక కేంద్రం విఏఏ ఎస్. అనూష పాల్గొన్నారు.పలువురు రైతులు సమావేశానికి హాజరై వివరాలు తెలుసుకున్నారు.

# సార్వాకు రైతుకు సాగునీరు అందేనా?!

## కంపోస్ట్ యార్డులుగా తయారైన పంట కాలువలు, పూడికల తీత ఊసేత్తని అధికారులు







ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 15:
వాతావరణ శాఖ రైతులకు తీపి కబురంటూ రుతు పవనాలు ముందుగానే ఆంధ్ర రాష్ట్రం అంతా వ్యాప్తి చెందుతాయని, వర్షపాతం సగటు కంటే ఎక్కువగా ఉంటుందని కబురు అందించింది. రైతు ఊహించిన దాని కంటే ముందుగానే వర్షాలు వస్తున్నాయని వార్త మెటప్రాంత రైతాంగం ఆశలు అడియాసలయ్యాయి. ఏరువాక పౌర్ణమికి సార్వా సాగుకు సమాయత్తమైన రైతుకు సాగు తాగునీరు కరువయ్యింది. తలపై నిండు కుండ లా భారీ ఏలేరు జలాశయం, ఆచంతనే తిమ్మరాజు చెరువు రైతులకు కొంగుబంగారం లా ఉన్నాయి. అయినా పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వెరసి వంటకాలవలు సాగునీరు అందించలేని దుస్థితిలో ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్ మే నెలల్లో వరి కోతలు అయిన వెంటనే పంట కాలువల పుడుకతీత పనులు చేపట్టాలి. కానీ ఇప్పటివరకు వంట కాలంలో పారమట్టి కూడా తీసిన దాఖలాలు లేవు. వర్షాకాలం రానే వచ్చింది. కుండపోత వర్షాలు కురిస్తే పూడిక పనులు చేసే అవకాశం ఉండదు. అధికారులు చర్యలు తీసుకొని పంట కాలువల పూడికలు తీసేది ఎప్పుడు? రైతులకు సార్వా కు సాగునీరు అందించేది ఎప్పుడు? అని ఆయకట్టు రైతాంగం సందేహం వ్యక్తం చేస్తున్నారు.

సుమారు ఆరు సంవత్సరాలుగా పంట కాలవల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో రైతులకు సాగునీరు అందడం సంపూర్ణంగా ఉండటం లేదు. కొంతమంది మెట్ట ప్రాంత రైతాంగానికి అంతంత మాత్రమే అందుతుంది అని వాపోతున్నారు. వంట కాలవల్లో చెత్త చెదారం పేరుకపోవడం, తుప్పలు మొలవడంతో అసలు పంట కాలువ ఉందా లేదా అనే సందేహం వ్యక్తం కాక మానదు. వంటకాలువలలో చాలా భాగం ఆక్రమణలకు గురైంది. కొంతమంది అక్రమార్కులు పంటకాలువలను ఆక్రమించి షాపులు, ఇల్లు నిర్మించుకున్నారు. పంట కాలువల్లో కొంత భాగం వ్యాపారస్తులు చెత్త చెదారం వేసుకునే కంపోస్ట్ యార్డులు గా ఉపయోగించుకుంటున్నారు. వంటకాలవల్లో డిస్పోజబుల్ ప్లాస్టిక్ సామాన్లు, హాస్పటల్ వ్యర్థాలు, వ్యాపారస్తులు వాడి పడేసిన వ్యర్థాలు, ముఖ్యంగా బ్రాందీ షాపులలో వ్యర్థాలతో కంపోస్ట్ యార్డుగా తయారైపోయాయి. అయినా ఇప్పటివరకు పూడికతీత పనులు చేపట్టలేదు. మరి రైతుకు సాగునీరు ఎట్లా అందుతుందో అధికారులు,ప్రజా ప్రతినిధులే సమాధానం చెప్పాలి. మునుపెన్నడూ లేని విధంగా రైతులు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ నీటి యజమాన్య సంఘాలు, ఏలేరు, తిమ్మరాజు చెరువు డిస్ట్రిబ్యూట్ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ ఎప్పటి వరకు రైతులకు వారు చేసింది ఏమీ లేదు. కమిటీలు కేవలం ఉత్సవ విగ్రహాలలా ఉన్నారు. పంట కాలు వల్లో పూడికలు తీయకపోవడం వల్ల, తుప్పలతో కాలువలు మూసి వేయ బడ్డాయని, పూడికతీతలు తీసేందుకు అవకాశం లేదని పంటకాలవలు ఆక్రమణ గురయ్యాయని, కొన్నిచోట్ల పంట కాలువలను ఆక్రమించి ఇల్లు కట్టుకున్నారని, మరికొన్ని చోట్ల పంట కాలువ వెడల్పు తగ్గించి, నీరు ప్రవహించడానికి వీలు లేకుండా మురుగు కాలువలుగా మార్చేశారని అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో పూడికతీత పనులు అంత సులభం కాదని అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనా రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల అధికారులు, పాలకులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే దానికి ఏలేశ్వరంలో పూడిక తీతలకు నోచుకోని వంట కాలువల దుస్థితి నిదర్శనం. సంబంధిత అధికారులు అయితే అసలు పండగలు పూసే ఎత్తడం లేదు. అది నీటి యాజమాన్య సంఘాల పని అని తెలియజేస్తున్నారు.

# ఏడిదలో కూటమి కోలాహలం

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రారంభోత్సవాలు, శంఖు స్థాపనలు

## భారీగా హాజరైన కూటమి శ్రేణులు.. ఎమ్మెల్యే వేగుళ్ళకు ఘన సన్మానం





మండపేట. పెన్ పవర్. జూన్ 15:
ఏడిదలో కూటమి నాయకులు పలు అభివృద్ధి కార్యక్రమాలతో సందడి చేశారు. తొలుత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు గ్రామ కూటమి నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దివంగత నేతలు ఎన్టీఆర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, వంగవీటి మోహనరంగాల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రారంభోత్సవాలు, శంఖు స్థాపనలు చేశారు. పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు 40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్ లను ప్రారంభించారు. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులు 30 లక్షలతో నిర్మించిన 12 సీసీ రోడ్లను ప్రారంభించారు. 16 లక్షలతో నిర్మించిన 7 గోకులం షెడ్లను ప్రారంభించారు. అలాగే 30 లక్షల రూపాయల పంచాయతీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంఖు స్థాపనలు చేశారు. వీటితో పాటు 9బీలక్షల రూపాయలతో చేపట్టనున్న ఇరిగేషన్ డ్రైన్ మెయింటైనెన్స్ పనులకు శంఖు స్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభ కు గ్రామస్థులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ ను ప్రజలు నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు నియోజకవర్గం లో కుంటు పడిన అభివృద్ధి పనులు ఇప్పుడు గాడిలో పడుతున్నారన్నారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధి కి పాటు పడటం జరుగుతుం దన్నారు. తల్లికివందనం పథకం అమలు ద్వారా రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రతి బిడ్డకు అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఆ తరువాత మాట తప్పి దానిని ప్రతి తల్లికి పథకం కింద మార్పు చేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది కి తల్లికి వందనం అమలు చేసి మాట నిలబెట్టుకుందన్నారు.ఈ రోజు రాష్ట్రం లోని ప్రతి తల్లి కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యతను ఇస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో జాతరలు ప్రజల్లో ఐక్యమత్యాన్ని చాటుతాయి





ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 15:
గ్రామాల్లో జరిగే జాతరలు ప్రజల్లో ఐక్యమత్యాన్ని చాటుతాయని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు. మండల పరిధిలోని పెద్దనాపల్లి గ్రామంలో గ్రామ దేవత గుబ్బాలమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే ఆదివారం విచ్చేశారు. తొలుత గుబ్బాలమ్మ తల్లి అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతల జాతర మహోత్సవాల వేళ గ్రామాల్లో పంటకు వాతావరణం నెలకొంటుందని, బంధుమిత్రులతో, స్నేహితులతో, ఇరుగుపొరుగు తో ఐకమత్యంగా ఉంటూ అందరూ కలిసికట్టుగా జాతర మహోత్సవాల్లో సంతోషంగా పాల్గొనడం చూస్తూ ఉంటాం అన్నారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్,ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు, యువ నాయకుడు బుద్ధ కృష్ణబాబు ఘన స్వాగతం పలికారు.అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సత్యప్రభని సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందచేశారు.ఈ సందర్భంగా వారు ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గుబ్బాలమ్మ అమ్మవారి 12 వ జాతర మహోత్సవం సందర్భంగా కుంకుమ పూజలు,కోలాట నృత్యాలు,వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించామని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెదకంశెట్టి గోవిందరావు,బుద్ధ నానాజీ,బుద్ధ నాగభూషణం,బొడ్డేటి వినోద్, దాడి గంగాధర్,బూర అనూష,కాళ్ళ రామకృష్ణ,మళ్ళ పార్వతయ్య, కోడెల మురళీ, గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత లక్ష్యం

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 15:
ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవతా లక్ష్యమని పలువురు వక్తలు ఉన్నారు. మానవత నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం స్థానిక బుద్దాల కన్వెన్షన్ లో జరిగింది. ఈ సందర్భంగా మానవత నాయకులు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సంస్థలో సభ్యులను అధికంగా చేర్పించాలని కోరారు. ప్రతి సభ్యుడు 600 రూపాయలు




ప్రవేశ రుసుము చెల్లించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంస్థలు చేరాలని కోరారు. ఇందులో యువతను కూడా చేర్చాలని ఈ మేరకు విద్యార్థిని విద్యార్థులను చైతన్వంతులు చేయాలని తెలిపారు. 2004లో 100 మంది సభ్యులుగా ఉన్న సంస్థ 180 మండలాల్లో 70 వేల మంది సభ్యులు ఉన్నారని వివరించారు. భవన నిర్మాణ కార్మికుల సమైక్య చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. సంస్థకు ఏ అవసరం



వచ్చిన తనను కలవచ్చని తన సహాయ సహకారాలు అందిస్తానని ఈ పని అప్పు చెప్పిన చేస్తానని చెప్పారు. సమావేశం అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గట్టిం సింధు, పచ్చ వెంకటేశ్వరరావు, గోపి, బోయపాటి రామలక్ష్మి, ఎగ్గిన నాగబాబు, మానవత నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల ఆలయాల అభివృద్ధి కృషి

## కంబాల శ్రీనివాస్..

## బొడ్లంక గ్రామంలో రామాలయం ప్రారంభం...

అడ్డతీగల, పెన్ పవర్, జూన్ 15:
గిరిజన గ్రామాల్లో దేవాలయల అభివృద్ధికి కృషి కృషిచేస్తున్నానని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. అడ్డతీగల మండలం బొడ్లంక గ్రామంలోని సీతారాముల ఆలయ పున: ప్రారంభోత్సవ





కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్ని, ఆలయాన్ని ప్రారంభించారు. తొలితఆలయ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు హారతులు పట్టి, తీన్మార్ డప్పులతో, అడుగడుగునా పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికి, ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. గతంలో రామాలయం నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం కంబాల. శ్రీనివాసరావు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల. శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజనుల్లో హిందూ ధర్మం గురించి వివరించి వారిలో చైతన్యం తీసుకురావడానికి, గిరిజన గ్రామాలలో ఆలయాల అభివృద్ధికి విశిష్టమైన కార్యక్రమాలను గిరిజన ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల.నానాజీ, బత్తిన.వీరాంజనేయులు, బిజెపి జిల్లా సెక్రెటరీ స్వప్న కుమారి, పచ్చారి. నరసింహమూర్తి, పనగటి. రాంబాబు, జాజుల.నరసింహమూర్తి, చింతల. కన్నారావు, సీత, వీరాంజలి, కంబాల త్రిమూర్తులు, రాజేంద్ర, కాటంరెడ్డి, రాజా రమేష్ ,పద్ద రాజు, దుర్గారావు, ఆదిశేషు, దుర్గాప్రసాద్, సత్తిబాబు, బాపనమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిజిఆర్ఎస్ రద్దు

పెనుమంట్ర, పెన్ పవర్,జూన్-15:
మండల కేంద్రం లలో తహసిల్దార్ కార్యాలయంల్లో నేడు నిర్వహించే పి జి ఆర్ ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం రద్దు చేసినట్లు ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారు లు, తహసీల్దార్లు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. కావున మండలంలోని ప్రజలకు అర్జీలు నేడు జిల్లా, డివిజన్, మండల కేంద్రములలో స్వీకరించబడవని ఆయన తెలిపారు.

## జడ్డంగిలో చంటి పిల్లలకు ఉచిత వైద్య సేవలు

**రాజవొమ్మంగి పెన్ పవర్ జూన్ 15**

రాజవొమ్మంగి, మండలంలోని జడ్డంగి గ్రామంలో ఏలేశ్వరం ఉదయకాంత్ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ ఉదయకాంత్ఆధ్వర్యంలో ఆదివారంఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ ను స్థానిక నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు గణజాల తాతారావ్, జడ్డంగి సర్పంచ్ కొంగర



మురళీకృష్ణ, జడ్డంగి టీడీపీ నాయకులు,వాసంశెట్టి గంగాధర్ చేతులమీదుగా ప్రారంభించి ఉచితమందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీప్రాంతంలో చంటిపిల్లల మెడికల్ క్యాంప్ పెట్టడడం చాలా అరుదని, వాతావరణం అనుకూలించక చాలా వరకు మెడికల్ క్యాంపుకు రాలేక పోయారని ఈరోజు 60 మంది చిల్డ్రన్స్ కు ఉచితవైద్య సేవలు అందించినందుకుఉదయకాంత్ చిల్డ్రన్ హాస్పిటల్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చంటిపిల్లల వైద్య నిపుణులు డా. ఎం. ఉదయకాంత్,క్యాంప్ మేనేజర్ వి. మల్లేశ్వరరావు, ఫార్మాసిస్ట్ జయకుమార్, రిసెప్షనిస్ట్ శ్రావణిమంజు వైద్య సేవలు అందించారు.

## తల్లికి వందనం పథకం అమలుకు వైసీపీ పోరాటమే కారణం

### వైసీపీ ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు




**మండపేట. పెన్ పవర్. జూన్15 :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి చేసిన నిరంతర ఉద్యమాల వల్లే తల్లికి వందనం పథకం ఇప్పటికైనా అమలులోకి వచ్చిందని మండపేట నియోజకవర్గ వైసీపీ ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు అన్నారు. మండపేటలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితుల వల్ల వారి పిల్లల చదువులు ముడిపడకూడదనే ఆలోచనతో మాజీ సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా అమ్మఒడి పథకాన్ని ప్రారంభించారని చెప్పారు. ఇప్పుడు అదే పథకాన్ని తల్లికి వందనం పేరుతో ఈ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ అది వైసీపీ పోరాటాల వల్లనే సాధ్యమైందన్నారు. ప్రజలను మోసం చేసే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే వరకు వైఎస్ఆర్సీపీ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### వాడపల్లి, లొల్ల టూరిజం అభివృద్ధిపై

## అధికారులతో చర్చ

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 15**

కోనసీమ ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి లో వెంచేసియున్నా కలియుగ ప్రత్యక్ష దైవం చందన స్వరుపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలివై యున్న క్షేత్రానికి భక్తుల తండోపతండాలుగా తరలివస్తున్నారు. భక్తుల సందడితో టూరిజం వన్నె తెచ్చేలా ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం టిడిపి క్యాంప్ కార్యాలయం వద్ద టూరిజం ఆర్. డి. పవన్ కుమార్ సమీక్షించారు. ఇక్కడ అనువుగా దేవాదాయశాఖ, నీటిపారుదల శాఖ భూముల్లో పర్యాటక రంగ లతో పాటు స్థానికులకు ఉపాధి కూడా కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం తాసిల్దార్ టి రాజేశ్వరరావు పాల్గొన్నారు.



# మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## గంగమ్మ తల్లి కలశ పూజ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 15 :**

మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.కాకినాడ నగరంలో స్థానిక జగన్నాధపురం శివారు ఏటిమొగలో గల మత్స్యనారాయణ, గంగమ్మ తల్లి ఆలయంలో కాకినాడ మేకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి కలస పూజ జాతర మహోత్సవాల్లో భాగంగా 2 వ రోజు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సముద్రంలో వేట నిషేధ గడువు పూర్తయిన తర్వాత తిరిగి వేటకు వెళ్ళే ముందుగా గంగమ్మతల్లి అనుగ్రహం పొందే కార్యక్రమంలో భాగంగా ఈ పూజలు,జాతర



చేయడం ఆనవాయితీగా వస్తుందని, మొదటి రోజు సిద్ధి వినాయకుడు, మత్స్య నారాయణస్వామి, భైరవ స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 2 వ రోజు శ్రీ గంగమ్మ తల్లికి 500 మహిళలు కలస పూజా కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లి ఆలయము నుండి ఏటిమొగ శివారు వరకు కలసలతో పాదయాత్ర చేస్తూ సముద్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సుమారు మూడు నెలల పాటు నిలిచిపోయిన చేపల వేట తిరిగి జూన్ 15 న రాత్రి సముద్రంలోకి వేటకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల సంక్షేమానికి వారి అభివృద్ధి అనేగా పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే వేట నిషేధ సమయంలోనే మత్స్యకారులకు 20 వేల రూపాయలు పరిహారం అందించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు బలసాడి రంగారావు, పినపోతు తాతారావు, కాకినాడ మేకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగాని నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి నాటి ధర్మారావు, కోశాధికారి చింతా పేర్రాజు, ఉపాధ్యక్షులు మల్లాడి రాజు, పాలెపు ధర్మారావు, లంకే నూకరాజు, కార్యదర్శులు చెక్కా లక్ష్మణరావు,వనమాడి కోయరాజు,పినపోతు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### నీట్ ర్యాంకర్ గొల్లపల్లి వైష్ణవిని

## అభినందించిన ఎమ్మెల్యే సత్య ప్రభ





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 15:**

ఇటీవల నిర్వహింపబడున నీట్ పరీక్షల్లో నీట్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి లో 532వ ర్యాంక్,(ఈ డబ్ల్యు ఎస్ లో 33 వ ర్యాంక్ ) సాధించిన గొల్లపల్లి వైష్ణవిని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అభినందించారు. మండల పరిధిలోని పెదనాపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి వైష్ణవిని కలిసేందుకు ఎమ్మెల్యే సత్య ప్రభ ఆమె స్వగృహానికి వెళ్లారు. ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి ( బుజ్జి ) సోదరుడు సుబ్రహ్మణ్యం కుమార్తె వైష్ణవి ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 532వ ర్యాంకు సాధించడంతో ఎమ్మెల్యే సత్య ప్రభ వారి ఇంటికి వెళ్లి కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు. మారుమూల గ్రామానికి చెందిన అమ్మాయిలు ఈ స్థాయిలో ర్యాంక్ సాధించడం చాలా సంతోషమని, వైష్ణవి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

## ఎప్పుడు అండగా ఉంటుంది



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 15:**

జర్నలిస్టులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ అన్నారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో జర్నలిస్ట్ శ్రీనివాస్ ను పరామర్శించేందుకు ఎమ్మెల్యే ఆదివారం గ్రామానికి విచ్చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం పొంది , కోలుకున్న జర్నలిస్ట్ దొడ్డి శ్రీనివాసరావుని వారి స్వగృహంలో ఎమ్మెల్యే సత్య ప్రభ పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు , వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుగోపాలునికి ఆషాఢంలో లక్షతులసీపూజ



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 15:**

200 సంవత్సరాల పురాతనమైన సంధిపూడి శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామివారికి జూలై 21వ తేదీ ఆషాఢ బహుళ ఏకాదశినాడు లక్ష తులసీపూజ, శాంతి కళ్యాణం నిర్వహించడానికి దైవజ్ఞులు నిర్ణయించినట్లు ఈవో ఎమ్మెస్సార్ కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### భారతీయ జనతా పార్టీ బలోపేతానికి

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-పేదల సంక్షేమానికి 11 ఏళ్ల కార్యక్రమంలో జగ్గంపేట బిజెపి ఇన్చార్జ్,దాట్ల కృష్ణ వర్మ.



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 15:**

గ్రామస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ దాట్ల కృష్ణవర్మ అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు ఆదేశాలమేరకు కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో భారతదేశపు అమృతకాలం సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం 11ఏళ్ల పండగ కార్యక్రమాన్ని కిర్లంపూడిలో డాక్టర్ రాజుకు చెందిన ఫామ్ హౌస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాట్ల కృష్ణవర్మ ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బిజెపి బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శులు గండి కొండలరావు, డివిఎస్ రాజు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సింగిలిదేవి సత్తిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కామినేని జయ శ్రీ, గోనేడ ఎంపీటీసీ మెంబెర్ అల్లు శివరామకృష్ణ, తామరాడ ఎంపిటిసి,జనసేన నాయకులు, గోకేడ రాజబాబు, కిర్లంపూడి మండలం బిజెపి మాజీ అధ్యక్షులు యడాలి రాంబాబు, కిర్లంపూడి మండల ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం, ఐ వి వి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు దొడ్డా అప్పారావు, బుద్ధ పెద్దకాపు,కాలింగ రాఘవమ్మ, బోనగిరి కాశీ విశ్వనాథం, ఈసరపు శివ బాబు, కార్యదర్శులు దాడి వెంకటేష్, వీరబాబు,లోవరాజు, సత్యనారాయణ, బొడ్డేటి బాబురావు, ఆడారి రామచంద్ర రావు,బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ సమావేశంలో బిజెపి పార్టీలోకి పెంటకోట సత్యనారాయణ, మారిశెట్టి త్రిమూర్తులు, అతికింశెట్టి సత్యనారాయణ,పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.





# రాష్ట్రంలో తల్లికి వందనం పథకం గ్రాండ్ సక్సెస్: ఎమ్మెల్యే సత్యప్రభ

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 15:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందన పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు. మండల పరిధిలోని పెద్దనాపల్లి





గ్రామానికి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఇంటికి ఎమ్మెల్యే సత్య ప్రభ ఆదివారం విచ్చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో ఆమె మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా తల్లికి వందనం సక్సెస్ గురించే ప్రజలు మాట్లాడుకుంటున్నారన్నారు.ఎన్నికల్లో మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని వారికి మా నియోజకవర్గ ప్రజలందరూ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. గ్రామంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో తల్లికి వందనం లబ్ధిదారులు వారి పిల్లలు ఎమ్మెల్యే సత్య ప్రభ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం ఇస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలి అని లబ్ధిదారులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్లంగిలో సర్వతోముఖ వికాస తరగతులు



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 15:**

కిర్లంపూడి మండలం చిల్లంగి పెరికిల రామాలయంలో ఆదివారం సర్వతోముఖ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. 25 మంది చిన్నారులు హాజరైన ఈ కార్యక్రమానికి హిందీ పండితురాలు దిడ్డి సునీత పాల్గొని భగవద్గీత, విష్ణు సహస్రనామం, లలిత పారాయణం, గోవింద నామాలు వంటి పలు అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు కీర్తిశేషులు సంఘన అప్పారావు సతీమణి సంఘన నాగమణి స్నాక్స్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శరకణం రాజబాబు మాట్లాడుతూ చిన్నారులకు భగవద్గీత పై అవగాహన కల్పిస్తున్న హిందీ పండితురాలు దిడ్డి సునీతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోలా ఈశ్వరరావు, పలువురు రామాలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# సాయిబాబు తల్లి మంగాదేవి మృతి

## మంత్రి వాసంశెట్టి పరామర్శ

**కాజులూరు, పెన్ పవర్,జూన్ 15:**

తెలుగుదేశం పార్టీ బందనపూడి క్లస్టర్ ఇంచార్జ్ సలాది సాయిబాబు తల్లి మంగాదేవి ( 78) శనివారం మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం బంధనపూడి గ్రామానికి చేరుకుని సాయిబాబు కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మృతురాలి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ధైర్యం చెప్పారు.వారితో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సానుభూతి తెలిపారు.పరామర్శ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత చంద్రు వీరా చౌదరి, బంధనపూడి నీటి సంఘం అధ్యక్షుడు సలాది శ్రీనివాస్, గొల్లపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను, జక్కన రాజేష్,పెంకే అప్పారావు,కోట తాతబ్బాయి, వనమాడి శ్రీను, కొల్లి హనుమంతు,తదితరులు మంత్రితో కలిసి పాల్గొన్నారు.



# ‘చేయూత’ సేవలు అందరికి ఆదర్శం కావాలి

## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్





**కె గంగవరం పెన్ పవర్ జూన్ 15:**

తల సేమియా బాధితుల కోసం రక్తదానం , నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు 5 సంవత్సరాలుగా అన్నదానం, వినూత్న సేవలు అందిస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు సదా సరస్మరణీయమని, ప్రతి ఒక్కరికి ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం స్థానిక బలుసు కళ్యాణమండపంలో చేయూత సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. రక్తదాతలను ప్రోత్సహిస్తూ వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించడం పట్ల చేయూత టీమ్ ను ప్రశంసించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం మిన్న అని, మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానం అన్నారు. రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. తల సేమియా బాధితుల కోసం ఇప్పటివరకు 35 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం పట్ల చేయూత వ్యవస్థాపకులు మొండి రవికుమార్ ను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి చేయూత అందిస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు యువకులతో కలిసి డా. రవికుమార్ చేయూత సంస్థ ను 2017 సం.లో ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలతో నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు.కాకినాడ, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు, రోగుల సహాయకులకు చేయూత సంస్థ ద్వారా గత 5 సం.రాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన వారు, ఆర్థిక స్తోమత లేని 60 మంది చిన్నారులకు ఉచిత విద్యా, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తూ వారికి ఉద్యోగం వచ్చేవరకు బాధ్యత తీసుకోవడం ఒక గొప్ప విషయం అన్నారు. 19 మంది దివ్యాంగులకు షాపులు ఏర్పాటు, 58 ట్రై సైకిల్ లు, 22 వీల్ చైర్లు, 40 మందికి వినికిడి యంత్రాలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. 48 మందికి వైద్య ఖర్చులు భరించి ఆపరేషన్ లు చేయించి 6 గురు చిన్నారులకు గుండె ఆపరేషన్ లు బోన్ మ్యారో ఆపరేషన్ లు చేయించడం జరిగిందని, సేవా కార్యక్రమాలకు సంబంధించి సుమారు రూ.10 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు చేయడం సాధారణ విషయం కాదన్నారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు మొండి రవికుమార్ మాట్లాడుతూ ఆత్మసంతృప్తి కోసమే ఈ సేవా కార్యక్రమాలు టీం సభ్యుల సహకారంతో చేపడుతున్నామ న్నారు. అవయవదానం ద్వారా సుమారు 8 మందికి పున: జన్మని ఇవ్వడం జరిగిందని,హెచ్ఐవి బాధిత చిన్నారులకు ప్రతి నెల 150 మందికి పౌష్టిక ఆహార కిట్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. వినికిడి లోపంతో మాటలు కోల్పోతున్న చిన్నారులకు భవితకు చేయూత కార్యక్రమం ద్వారా 22 మండలలో స్పీచ్ థెరపీ మిషన్లు అందించి మాటలు రప్పించే కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 17 మంత్రి సుభాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, తల్లిదండ్రులు కోల్పోయిన 20 మంది చిన్నారులను మంత్రి సుభాష్ సమక్షంలో దత్తత తీసుకుని వారికి ఉద్యోగం వచ్చే వరకు పూర్తి బాధ్యతను చేయూత సంస్థ తీసుకుంటామని ప్రకటించారు. అలాగే 40 మంది ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఆత్మీయ స్పర్శ కార్యక్రమం ద్వారా న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం బ్రహ్మ మాస్టారు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మేడిశెట్టి శేషారావు,శ్రీనివాస్, చొల్లంగి శ్రీధర్, వికాస రమణ, రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కామరాజు, కార్యదర్శి మాచారెడ్డి, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బైకు స్టంట్లు, రేసర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీస్ బాస్

## అనధికార బైక్ స్టంట్లు రేసింగ్ నిర్వహించే వారిపై చట్ట ప్రకారం చర్యలు: జిల్లా ఎస్పీ

**పెన్ పవర్, గుంటూరు, జూన్ 15:**







గుంటూరు నగర వీధుల్లో బైకు స్టంట్లు చేస్తూ సాధారణ వాహనదారులకు భయాందోళనలు కలిగిస్తున్న యువకుడికి కఠిన పాఠం చెప్పారు ట్రాఫిక్ పోలీసులు.గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో ట్రాఫిక్ విభాగం స్పందించింది. గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించారు.కౌన్సిలింగ్ అనంతరం తన దారిలో తప్పిపోయానని, బైకు స్టంట్లు చేయడం వల్ల తల్లిదండ్రులకు చెడ్డ పేరు వస్తుందని, తోటి ప్రయాణికులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉండేదని ఇప్పుడు తనకు అర్థమైందని ఆ యువకుడు అంగీకరించాడు.తాను చేసిన తప్పుకు పశ్చాత్తాపపడుతున్నానని చెప్పిన ఆయన, “నా మాదిరిగా మరెవ్వరూ బైకు స్టంట్లు చేయొద్దు. ఒక్క క్షణపు ఆసక్తి నిండా జీవితం తుడిచేయొచ్చు” అని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇకపై నగరంలో ఇటువంటి చట్టవిరుద్ధ రేసులు, స్టంట్లకు తావులేని విధంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. పౌరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే అక్రమ రేసులు, స్టంట్లపై ఈ విధంగా పోలీసులు దృష్టి సారించడం అభినందనీయం.

# పేకాట ఆడుతున్న 11 మంది అరెస్టు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 15:**

పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ కు రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని మడికి కూరగాయల మార్కెట్ దగ్గర్లో పేకాట



స్థావరంపై తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.14500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన వారిపై ఆలమూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసామన్నారు.

# మంత్రి సుభాష్ చల్లగుండాలంటూ కందుల పాలెంలో ప్రత్యేక పూజలు, సంబరాలు





**కె గంగవరం పెన్ పవర్ జూన్ 15 :**

ఆ గ్రామంలో ఉదయం నుంచి ఒకటే హడావిడి పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తున్నారు.యువత ఉత్సాహంగా కేరింతలు కొడుతున్నారు గ్రామ శివారులో అమ్మవారు ఆలయం వద్ద మేళ తాళాలు వాయిద్యాలతో జాతర వాతావరణం నెలకొంది ఇదంతా ఏమిటి అనుకుంటున్నారా వివరాల్లోకెళితే గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం నుంచి ప్రస్తుత కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విజయం సాధించాలని కోరుతూ కందుల పాలెం గ్రామానికి చెందిన వయట్ల రాజబాబు గజలక్ష్మి దంపతులు గ్రామ దేవతకు మొక్కు కున్నారు. అనూహ్యంగా మంత్రి సుభాష్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతోపాటు, రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు సంపాదించిన సంగతి తెలిసిందే. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న తరుణం, ఈనెల 17న మంత్రి సుభాష్ గారి జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని తమ నాయకుడు పదికాలాలపాటు చల్లగా ఉండాలని కోరుతూ తమ మొక్కును చెల్లించుకునేందుకు కందుల పాలెం గ్రామంలో ఆదివారం పండగ వాతావరణంలో అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమ నాయకుడు మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి, కేకు కోసి, మిఠాయిలు పంచి, ఊరందరికీ విందు భోజనం పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈనెల 17న మంత్రి సుభాష్ గారి జన్మదినం కావడంతో ముందస్తుగా ఆయా గ్రామాల్లోని యువత, ప్రజలు చేరుకుని రాజబాబు గజలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో కేకు కోసి, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, పెద్ద ఎత్తున నినాదాలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి జాతరను తలపించేలా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సందడి చేశారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉన్నానంటూ ప్రతి ఒక్కరి కష్టంలో పాలు పంచుకుంటున్న మంత్రి సుభాష్ పాలన ప్రజా దీవెనలతో సుభిక్షంగా సాగాలని రాజబాబు, గజలక్ష్మి దంపతులు, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి తండ్రి వాసంశెట్టి సత్యం గారు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపన దినోత్సవం





**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 15:**గోపాలపట్నం నియోజకవర్గంలోని పశ్చిమ 91వ వార్డు లక్ష్మీనగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపన 11 వ వార్షికోత్సవం సందర్భంగా ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బాబు జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ చైర్మన్ పి. ఆదినారాయణ అధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ వార్డు నాయకులు సత్తిరాజు, జాలాద్రి విజయ, బాలసుబ్రమణ్యం, గాయత్రీ కన్స్ట్రక్షన్ అధినేత, జనసేన నాయకుడు నరేంద్ర పాల్గొన్నారు.

అలాగే ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ ఎలీషా, సీనియర్ నాయకులు కడితి సాధురావు, ఆళ్ల పైడిరాజు, గొర్రెల నాయుడు, బంగారు తులసిరామ్, స్కూల్ హెచ్‌ఎం, స్థానిక అధ్యక్షులు చెంగల చిన్నారావు, ఐడి బాబు, ఏం. రమేష్ బాబు, పెట్ల వెంకటరమణ, సుహాసిని, రవీంద్ర యూత్ సభ్యులు, గ్రామ సంఘం నాయకులు తదితరులు హాజరయ్యారు.

అనంతరం ఆదినారాయణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్‌ను స్పార్ హాస్పిటల్ నిర్వహించగా, హాస్పిటల్ ఎండి సత్యనందన్, మధు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలు

- 32 మందితో పోటీల కోసం అనకాపల్లి జిల్లా నుంచి ఎన్టీఆర్ జిల్లాకు బయలుదేరిన బృందం



**పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 15:**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. డాన్ బోస్కో హై స్కూల్ వేదికగా జరగనున్న ఈ పోటీల్లో సోలో యోగా, గ్రూప్ యోగా, చిత్రలేఖనం, పాటల పఠనం, పోస్టర్ డిజైన్, వ్యాసరచన తదితర విభాగాల్లో స్పర్థలు జరుగనున్నాయి.

జూనియర్స్, యంగ్, సీనియర్స్ కేటగిరీల్లో జరిగే ఈ పోటీల్లో అనకాపల్లి జిల్లా నుంచి 32 మంది సభ్యులతో కూడిన బృందం పాల్గొనుతోంది. ఇందులో బాలురు 5, మహిళలు 23, అధికారిక ప్రతినిధులు నలుగురు ఉన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా క్రీడాశాఖ అధికారి ఎల్. వెంకటరమణ బృంద సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చుతూ జిల్లాకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఈ పోటీల్లో విజేతలు ఈ నెల 20న విశాఖపట్నంలో నిర్వహించనున్న ముగింపు కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు.

## యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీలకు బయల్దేరినజిల్లా విజేతలు...

- ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు గుర్తింపుతీసుకురావాలి .
- డిఆర్ఓ హేమలత...



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూన్15:** యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా విజేతలకు ఏర్పాటు చేసిన బస్సు ఆదివారం కలెక్టరేట్ నుండి బయల్దేరింది. కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత పర్యవేక్షణ చేశారు. కార్యక్రమానికి నియమించిన అధికారులు,సిబ్బందికి అక్కడ తగు సూచనలు చేశారు.జిల్లా విజేతలు,కేర్ టేకర్స్, సిబ్బందికి మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.ఫస్ట్ ఎయిడ్ కిట్,వైద్య సిబ్బందిని బస్సులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగాంధ్ర పోటీల్లో విజేతలను 16,17 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎన్టీఆర్ జిల్లాకు పంపించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొని తిరిగి గమ్యస్థానానికి చేరుకునే వరకు వీరికి తగు నిర్దేశం చేస్తూ,అన్ని రకాలుగా సహకారం అందించేందుకు కార్యక్రమానికి నోడల్ అధికారిగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ కృష్ణవేణి,లైజన్ ఆఫీసర్ గా డా రఘు,యోగా మాస్టర్ మోహన్ గంటాయత్, రెవెన్యూ,వైద్య,పోలీస్,స్కూల్ పిడి సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుతూ అందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. యోగాంధ్ర జిల్లా కన్వీనర్ డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లా నుండి 32 మంది విజేతలు రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్నారని,సోలో,గ్రూప్ యోగా ఆసనాలు,సాంగ్,క్విజ్,పెయింటింగ్,స్కిట్,ఎస్సే,పోస్టర్,షార్ట్ ఫిల్మ్ ఇలా 11 కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందినవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ-ఆర్బీఎస్కె డాక్టర్ టి. జగన్మోహనరావు,ఎఓ సిహెచ్. రాధాకృష్ణ,డిటి పి.లక్ష్మీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సిఎం సహాయనిధి..





- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి..

**కురుపాం /సాలూరు, పెన్ పవర్, జూన్ 15 :** ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుండి మంజూరైన రూ.3,62,917 విలువైన ఆరు చెక్కులను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఆదివారం సాలూరులో మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఇందులో భాగంగా మంజూరు అయిన మొత్తల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

సాలూరు పట్టణం 11వ వార్డ్ చిన్నహరిజనపేటకు చెందిన దివాకల తులసికి రూ.49,258,

పాచిపెంట మండలం మోసురుకు చెందిన బొట్టా గౌరీ శంకరరావుకు రూ 30,700

మెంటాడ మండలం బాడెవలసకు చెందిన నీలిరోతూ ప్రశాంత్ కు రూ .85,000

మక్కువ మండలం పనసభద్రకు చెందిన కోట శేషగిరిరావుకు రూ.1,00,317 సాలూరు పట్టణం 7వ వార్డ్ గాంధీనగర్ కు చెందిన చింత వాసుదేవారుకు రూ .47,642

సాలూరు పట్టణం 21వ వార్డ్ తెలగవీధికి చెందిన వాసపల్లి రమణమ్మకు రూ .50,000

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

సిఎం ఆర్ ఎఫ్ ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగా మార్గం







- అనకాపల్లిలో సెలబ్రిటీ యోగా ప్రదర్శన

**పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 15:**యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ దానిని రోజువారీ జీవన శైలిలో భాగం చేసుకోవాలంటూ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి. రమణ సూచించారు.

'యోగాంధ్ర%-%2025' కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన అధ్వర్యంలో సెలబ్రిటీ యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏషియన్ బ్రాంజ్ మెడలిస్ట్ బాక్సర్ కుసుమతో పాటు ఇతర ప్రముఖులు, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు. యోగా గురువు మంగయ్య, శిక్షకులు జ్యోతి, లక్ష్మిలు ఆధ్వర్యంలో బ్రీతింగ్ టెక్నిక్స్, యోగాసనాల ప్రాధాన్యతను వివరించారు.

యోగా అభ్యాసం వల్ల మానసిక ప్రశాంతత, శారీరక సౌఖ్యం కలుగుతాయని, దీన్ని ఆచరించడం ద్వారా మనిషి పూర్తి ఆరోగ్యవంతంగా, చురుకుగా, సమర్థవంతంగా జీవించవచ్చని ఎస్.వి. రమణ పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో సహాయ సమాచార ఇంజనీర్ బాలాజీ, జూనియర్ సహాయకులు పీ.డి.ఎస్.ఎన్. మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

## విత్తన బంతులతో పచ్చని వనాల సృష్టి



- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం: డాక్టర్ ఎస్.పి.బి. రంగాచార్యులు





**పెన్ పవర్, విశాఖ ఉత్తరం జూన్ 15:**విత్తన బంతుల వినియోగం ద్వారా పచ్చని వనాలు పెరిగే అవకాశముందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఉందని విశాఖ మహానగర పర్యావరణ సంయోజకులు డాక్టర్ ఎస్.పి.బి. రంగాచార్యులు పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం సీతమ్మధార కొండపై పర్యావరణ సంరక్షణ గతివిధి, వనమాలి, సిటిజి, ప్లాంట్ ఎ హోప్, జెడి ఫౌండేషన్, రోటరీ, ఐఐఎం, ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ సొసైటీ, గ్రీన్ క్లైమేట్ టీం వంటి వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో విత్తన బంతులు చల్లే కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రంగాచార్యులు మాట్లాడుతూ, శీతోష్ణస్థితి పెరుగుదల వంటి ప్రకృతి విపత్తులను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ భుజించిన పండ్ల విత్తనాలను సేకరించి, అవి ఆరిన తర్వాత పేడ మట్టి, బూడిద కలిపి విత్తన బంతులు తయారు చేయాలని సూచించారు. వర్షాకాలంలో ఈ బంతులను కొండలు, నదీ తీరాలు, చెరువు గట్లలపై వేయడం వల్ల మొక్కలు మొలిసి వనాలుగా రూపాంతరం చెందుతాయని వివరించారు.

19 నగరాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ సేవలందిస్తున్నదని తెలిపారు. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, లెక్చరర్లు, సమాజ సేవకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పచ్చని భూమికి పునాది వేసే ఈ తరానికి పర్యావరణంపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## అటవీ భూములు ఆక్రమించుకుంటే చర్యలు- డీఎఫ్ఓ వైవీ నరసింహరావు

**చింతపల్లిపెన్ పవర్ జూన్ 15:**-అటవీ భూములు ఆక్రమించుకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చింతపల్లి డివిజనల్ ఫారెస్ట్ అధికారి వైవీ నరసింహరావు హెచ్చరించారు. ఆదివారం డీఎఫ్ఓ ఆదేశాలతో అటవీశాఖ ఉద్యోగులు చిలకలమామిడి గ్రామంలో పది మంది గిరిజనులకు నోటీసులు అందజేశారు. ఈసం దర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ అటవీహక్కుల చట్టం ప్రకారం డివిజన్ పరిధిలో 98ఎకరాల భూములను గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈభూములను గిరిజనులు వృక్ష సంపదకు హాని కలగకుండగా వ్యవసాయం చేసుకోవాలన్నారు. అటవీశాఖ పరిధిలోనున్న భూములను ఆక్రమించుకుంటే చర్యలు తప్పవన్నారు. చింతపల్లి పంచాయతీ సౌత్ బీట్ పరిధి చిలకడమామిడి గ్రామంలో కొంత భూమిని గిరిజనులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దీంతో ముందుగా హెచ్చరిక నోటీలు జారీ చేశామన్నారు. నిబంధనలు అతిక్రమించి భూములను ఆక్రమించుకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది మండి భూషణం, డి.పుష్ప పాల్గొన్నారు.



## గాజువాకలో రోడ్డు ప్రమాదం

- ఆటో డ్రైవర్ మృతి
- పంతులు గారి మేడ వద్ద జరిగిన సెల్ఫ్ ఆక్సిడెంట్





**పెన్ పవర్, గాజువాక, జూన్ 15:**విశాఖపట్నం గాజువాక పంతులు గారి మేడ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతిచెందాడు. అతని డ్రైవింగ్ సమయంలో ఆటో నియంత్రణ తప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది.

ఈ సెల్ఫ్ ఆక్సిడెంట్‌లో అక్కడికక్కడే డ్రైవర్ మృతి మృతుడి వివరాలు తెలుసుకునే ప్రయత్నంలో గాజువాక పోలీసులు ఉన్నారు.

ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నెలకొల్పింది.

## మహిళా పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహించాలి..

ఏపి ఎస్టీ కమీషన్ చైర్మన్ డా: డి.వి. జి. శంకరరావు..





**కురుపాం/ సాలూరు ,పెన్ పవర్, జూన్ :15**

సాలూరు లో లేఖ్య ఎంటర్ప్రైజ్ పసుపు ప్రాసెసింగ్ యూనిట్ అధినేత అల్లాడి సునీత కు ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త గా ఫాక్సీ అవార్డ్ వచ్చిన సందర్భంగా ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డివిజి శంకరరావు ఆమెను అభినందించారు.గిరిజన ప్రాంతాల్లో స్థానిక వనరుల్ని పూర్తిగా వినియోగించుకునేలా పరిశ్రమల స్థాపన జరగాలని, ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో పసుపు ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించి,ఒడిదుడుకులు ఎదుర్కొని విజయవంతంగా పరిశ్రమ నడుపుతున్న సునీత గారిని అభినందించి,ఆ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యల్ని ఆరా తీశారు.ఈ యూనిట్ సిబ్బంది,కార్మికుల్లో ఏభై శాతం మంది గిరిజన మహిళలు ఉన్నట్లు తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు.ఆమె విజయం చాలా మందికి స్ఫూర్తి కలిగిస్తుందని,గ్రామీణ

ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ప్రతీ మహిళా చైతన్యం వంతం కావాలని,అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు.ఆయన తో బాటు,వారి శ్రీమతి స్వర్ణలత సునీత గారిని అభినందించారు

# పాలస్తీనా సంఘీభావ సభను విజయవంతం చేయండి

- జూన్ 17న రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల నిరసన కార్యక్రమాలు




**పెన్ పవర్, విశాఖ దక్షిణం జూన్ 15:**పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తోన్న అమానుష యుద్ధాన్ని, మానవ హననాన్ని తీవ్రంగా ఖండిస్తూ జూన్ 17న రాష్ట్రవ్యాప్తంగా 'పాలస్తీనా సంఘీభావ దినం'గా పాటించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి.
ఈ మేరకు విశాఖ జిల్లా కేంద్రంగా అదే రోజున ఉదయం 10 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల గురజాడ విగ్రహం నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు బహిరంగ ప్రదర్శన అనంతరం నిరసన సభ నిర్వహించనున్నారు. ప్రజలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరుతున్నారు. ఈ నిర్ణయం సీఐటీయూ జిల్లా కార్యాలయం, జగదాంబలో జరిగిన వామపక్ష పార్టీల జిల్లా స్థాయి సమావేశంలో తీసుకున్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. రహమాన్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపోరాట కార్యదర్శి కె. దేవసహాయం, బి. పద్మ, ఎం. మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, పాలస్తీనా ప్రజల హక్కులను తొలగించాలనే కుట్రతో ఇజ్రాయిల్ మానవత్వ విరుద్ధ దాడులకు పాల్పడుతున్నదని, మహిళలు, చిన్నారులతో సహా వేలాదిమంది నిర్దాక్షిణ్యంగా హతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థ శిబిరాలపై కూడా దాడులు జరుగుతున్నాయనదీ తెలిపారు.
ఈ మానవ మేథోద్రవాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ, ఇజ్రాయిల్ %-% పాలస్తీనా రెండు దేశాల స్వతంత్రతను గుర్తించడమే సమస్యకు శాశ్వత పరిష్కారమని అభిప్రాయపడ్డారు.
అలాగే, స్వాతంత్ర్యం అనంతరం భారత దేశాంగ విధానం ఆలీన తత్వానికి కట్టుబడి పాలస్తీనాకు అండగా నిలిచిన నేపథ్యంలో, నేడు మోడీ ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదానికి అనుకూలంగా భారత్ వైఖరిని మలుస్తున్నదని, ఇది దేశ ప్రయోజనాలకు విఘాతకరమని స్పష్టం చేశారు. పాలస్తీనా సంక్షోభంపై కేంద్రం తగిన వైఖరిని అవలంబించాలని డిమాండ్ చేశారు.

## జన్ జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకల్లో హాజరైన అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.





**హుకుంపేట.పెన్ పవర్ జూన్-15,** హుకుంపేట మండలం కొంతిలి గ్రామపంచాయతీ కొంతిలి గ్రామంలో జరిగిన జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ద్వారా అందే ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని అయన ప్రజా ప్రతినిధులకు అధికారులకు. సూచించారు. గిరిజన ప్రజలకు అక్షరాస్యత లేకపోవడం వలన ఎక్కువమంది వారికి అందే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని వాటిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆదేశించారు. తల్లికి వందనం పథకం చాలా మందికి అర్హత ఉన్న అందకపోవటానికి కారణం ప్రభుత్వ అధికారుల యొక్క నిర్లక్ష్యమని అన్నారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి ఎటువంటి భూమి లేకపోయినా ప్రభుత్వ రికార్డులలో దాదాపు 10 ఎకరాలు పైబడి ఉన్నందున తద్వారా తల్లికి వందనం వర్తించదని ప్రభుత్వం తిరస్కరించిందని. అలాగే ఆధార్ కార్డుకు బ్యాంకు లింకు లేకపోవడం వల్ల కూడా తిరస్కరణ. చేసిందని గుర్తు చేస్తూ ఇలాంటి పరిస్థితులను గుర్తించి సమస్య పరిష్కారం చేసే విధంగా అధికారులు కృషి చేయాలని అయన అధికారులను సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో కొంతిలి గ్రామ పంచాయతీ సర్పంచ్ రేగం రమేష్. హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ. మరియు అరకు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రేగం శివరామకృష్ణ.మరియు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మన్ గృహ నిర్మాణం బిల్లులు చెల్లించండి.

- బిల్లులు జాప్యంతో నిలిచిపోయిన లబ్ధిదారుల నిర్మాణా పనులు.
- ఆదివాసీ గిరిజన సంఘం.



**అరకులోయ పెన్ పవర్ 15:**ప్రధానమంత్రి జన్మన్ గృహ నిర్మాణం బిల్లులు చెల్లించాలని, గృహ నిర్మాణం బిల్లులు జాప్యంతో నిలిచిపోయిన లబ్ధిదారుల నిర్మాణా పనులనీ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ అరకులోయ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆదివారం ఒక పత్రిక ప్రకటన ఆగ్రహం వ్యక్తం చేశారు.సుంకర మెట్ట పంచాయతీ సంఘం వలస దాబుగుడ గంగగుడి గ్రామాల్లో పర్యటించి జన్మాన్ లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ పంచాయతీలో పీఎం జన్మాన్ లబ్ధిదారుల లింటెల్ లెవెల్ వరకు నిర్మించి నెలలు గడుస్తున్న లబ్ధిదారులు ఖాతాల్లో డబ్బులు జమ కాక పోవడంతో ఇల్లు ఎలా నిర్మాణం పూర్తి చేయాలో అని తీవ్ర ఆందోళన పడుతున్నారు. ప్రభుత్వం ఒక వైపు 2026 మార్చి కళ్ల ఇల్లు పూర్తి చేయాలని గడువు విధిస్తూందనీ, నిర్మించుకొన్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకపోతే ఎలా నిర్మించుకోగలరని, .ఇల్లు నిర్మించుకొన్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఒక్క మాట కేంద్ర ప్రభుత్వనికి అడగలేక పోతున్నారనీ.బిల్లులు చెల్లించక పోవడంతో ఎక్కడ చుసిన మొండి గోడలు దర్శనం ఇస్తున్నాయి. నిలిసి పోయిన పీఎం జన్మాన్ ఇళ్లను బిల్లులు చెల్లించి ఇల్లు నిర్మాణానికి సహకారం అందిచగలరని లేకపోతే లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తామని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# జిల్లా విద్యా శాఖలో వింత పోకడలు...!

- ఇష్టారాజ్యంగా ఉత్తర్వులు జారీ...!?
- జిల్లా విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టి సారించాలి...!
- అడ్డగోలు నియామకాలపై దర్యాప్తు జరపాలి
- సీనియర్లు, అర్హులకు ఇన్చార్జి డి ఈ ఓ గా నియమించాలి..
- షైనింగ్ స్టార్స్ చెక్కులు చెల్లుబాటు అయ్యేలా చూడాలి
- రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించరాదు..
- ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ ఎస్ జి టి పై అంత మమకారమెందుకు
- జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ పక్కదారి పడుతోందన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్,జూన్ -15:** పార్వతీపురం మన్యం జిల్లా విద్య వింత పోకడలకు నెలవైందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, నియోజకవర్గ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ పక్కదారి పడుతోందన్నారు. కంచే చేను మేసే విధంగా ఉన్నతాధికారులు తమ ఇష్టారాజ్యంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి అన్నారు. దానికి ఉదాహరణగా జిల్లా విద్యాశాఖ ఎదుర్కొంటున్న ఆరోపణలను చెప్పుకోవచ్చు అన్నారు. పది, ఇంటర్ ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించిన పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ విద్యాశాఖ అధికారి లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కూడా జిల్లాను చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా విద్యాశాఖ ఎదుర్కొంటున్న పలు ఆరోపణలను గుర్తు చేశారు. జిల్లా విద్యాశాఖలో గతంలో జరిగిన కేజీబీవీ నియామకాలపై అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. అనంతరం సీనియర్లను, అర్హులైన వారిని పక్కనపెట్టి ఒక ఎంఈఓ ను ఇన్చార్జి డిఈఓ గా నియమించడం సరికాదని పత్రికలు, జిల్లాలోని పలువురు ఎండగడుతున్నప్పటికీ పాలకుల్లో, ఉన్నతాధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. అంతేకాకుండా ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పది, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన షైనింగ్ స్టార్స్ కి ఇచ్చే చెక్కులు చెల్లుబాటు కాకపోవటం అత్యంత అవమానకరమన్నారు. చెక్కులపై తేదీలు లేకపోవడం, ఉన్న సంతకాలు చెల్లకపోవడం, ఖాతాల్లో నిల్వ లేకపోవడం, ఎంఈఓ సంతకాలు చేయటం, ఇన్చార్జి డి ఈ ఓ కి అర్హత లేకపోవడం తదితర కారణాలు వలన చెక్కులు చెల్లుబాటు కాలేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చేసిన తప్పులు సరిదిద్దుకునేందుకు చెక్కులు మళ్లీ తీసుకోవడం, ఇన్చార్జి డిఈఓ కి ఎఫ్ఎసి ఇవ్వటం ఇవన్నీ చూస్తుంటే జిల్లా విద్యాశాఖ పరిపాలన ఎటువైపు వెళుతుందోని ప్రశ్నించారు. ఈ విషయం పత్రికలు సైతం గగ్గోలు పెడుతున్నప్పటికీ ఉన్నతాధికారులు, పాలకులు చేసిన పొరపాట్లను సరిదిద్దుకోకపోవడం చూస్తుంటే జిల్లాలో రాజ్యాంగబద్ధ పాలన జరగటంలేదని అనిపిస్తోందన్నారు. ఇదిలా ఉండగా గతంలో ఐటిడీఏలో సస్పెన్షన్ కు గురైన ఓ ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ పై డి ఈ ఓ కార్యాలయానికి తీసుకురావడం, ఆయనపై పలు ఆరోపణలు రావటం, వాటిని చూసి తిరిగి పంపించడం, మళ్లీ డీఈఓ కార్యాలయానికి రప్పించడం చూస్తుంటే అతనిపై ఎందుకు అంత మమకారమని ప్రశ్నించారు. ప్రజా సంఘాలు, పత్రికలు అతనిపై పలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఉన్నత అధికారులు పాలకులు ఎందుకు అతనిపై అంతా మమకారం చూపిస్తున్నారు అర్థం కావటం లేదన్నారు. తప్పు మీద తప్పు చేస్తూ జిల్లా విద్యాశాఖను అప్రతిష్ట పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ పై వచ్చే వ్యక్తి ఇష్టరాజ్యం సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఉద్యోగ కార్యాలయంలో వర్గాలు సైతం ఏర్పడినట్లు బయట చర్చ జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను సైతం బయటికి పంపించి యత్నంలో ఓవర్గం ఉన్నట్లు సమాచారం అన్నారు. ఈ మేరకు కొంతమంది ఉద్యోగులను మందలించాలని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఫైలు పంపించినట్లు చర్చ జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల బదిలీల్లో భాగంగా ఓ మండలానికి ఎంఈఓగా వచ్చిన ఓ పాఠశాల హెడ్మాస్టర్లను తిరిగి యథాస్థానానికి కొంతమంది పంపించి తన పబ్బం గడుపుకునేందుకు చూస్తున్నారని, తమకు బాకాలూది ఒకే వ్యక్తికి రెండు మండలాలు అప్పగించేందుకన్న విషయం కూడా బయట చర్చ జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖలో ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ పై దృష్టి సారించి, జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆరోపణలు ఎదుర్కొంటున్న నియామకాలు, ఇన్చార్జి డిఈఓ గా ఉన్న ఏడిని కాదని, జూనియర్ ఎంఈఓ ను ఇన్చార్జ్ డిఇఓ నియామకం, ఎఫ్ ఎ సి ఇవ్వటం, ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ తదితర వాటిపై తగు దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. భార్యాభర్తలు మృతి









**గాజువాక షీలానగర్ వద్ద కంటైనర్ ఢీకొనడంతో ఘటన**

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, గాజువాక/విశాఖపట్నం జూన్ 15:**
విశాఖపట్నం గాజువాకలోని షీలానగర్ మారుతి సర్కిల్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతిచెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జొన్నాడ సాయి, జొన్నాడ శాలిని దంపతులను వెనుక నుంచి వచ్చిన కంటైనర్ వాహనం వేగంగా ఢీకొట్టింది.
ఈ ఘటనలో అక్కడికక్కడే వారు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులు శ్రీహరిపురానికి చెందినవారని గుర్తించారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే గాజువాక పోలీసులు అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కంటైనర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మరింత విచారణ జరుపుతున్నారు.
ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# వృద్ధుల పట్ల బాధ్యతగా మెలగాలి..



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జూన్15:**వృద్ధులు సమాజంలో ఒక ముఖ్యమైన భాగమని, వారు తమ జీవిత అనుభవాల ద్వారా యువతరానికి మార్గనిర్దేశం చేసిన అనుభవం కలిగిన వ్యక్తులని వారి పట్ల బాధ్యత, మానవత్వం కలిగిన ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో జడ్జి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వృద్ధుల ప్రాముఖ్యతను, అనుభవంను గుర్తించి వారిని గౌరవించాలన్నారు. వృద్ధులు మనకు మార్గదర్శకులని, వారిని గౌరవించడం, సంరక్షించడం మన బాధ్యతని తెలిపారు.
వృద్ధులు వారి హక్కులను తెలుసుకోవాలని సూచించారు.
తగినంత ఆహారం, ఆశ్రయం, దుస్తులు, వైద్య సంరక్షణతో సహా మంచి జీవన ప్రమాణాలు పొందే హక్కు ఉందన్నారు. సామాజిక భద్రత, రక్షణ, వివక్షత నుండి విముక్తి పొందే హక్కుందని పేర్కొన్నారు. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే హక్కుని చట్టం కల్పించిందని వివరించారు. దశాబ్దాల అనుభవంతో వారు మనకు ఎంతో నేర్పించారని, వారు మన నుండి అభిమానం, ప్రేమను మాత్రమే కోరుకుంటారని, వృద్ధులు సమాజానికి ఎంతో విలువైన ఆస్తిని జడ్జి అన్నారు. వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు.
వృద్ధులను ఇంట్లో ఒంటరిగా వదిలేయకుండా, వారితో ఎక్కువ సమయం గడపాలన్నారు. అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.సౌమ్య జోస్ఫిన్, లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, ప్రభుత్వ లాయర్ బి. సత్యనారాయణ, ఉల్లిభద్ర సర్పంచ్ ఎస్. దివ్య లక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ యం. తవిటి నాయుడు, గరుగుబిల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నేటి నుంచి చేపల వేట పునఃప్రారంభం

- తీర ప్రాంతాల్లో మత్స్యకారుల హర్షాతిరేకం..
- గంగమ్మకు పూజలతో వేట ప్రారంభం



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 15:**రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులకు ఎంతో ప్రాధాన్యమైన చేపల వేట ఆదివారం నుంచి తిరిగి ప్రారంభమైంది. గడిచిన రెండు నెలలుగా చేపల జనన, వృద్ధి కోసం విధించిన సముద్ర వేట నిషేధం ముగియడంతో, తీర ప్రాంతాలు మళ్లీ మత్స్యకారుల శబ్దాలతో, వేటకు సిద్ధమైన పడవలతో జోష్ మీద కనిపిస్తున్నాయి.
తీర ప్రాంతాలన్నీ మళ్లీ సందడిగా మారాయి. మత్స్యకారులు తమ పడవలను రంగరించుకొని, వలలను సిద్ధం చేసుకొని సముద్రంలోకి వెళ్ళేందుకు సన్నద్ధమయ్యారు. వేట ప్రారంభానికి ముందు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. అదే విధంగా ఈసారి కూడా మత్స్యకారులు గంగమ్మను పూజించి భద్రతతో పాటు మంచి వేట కోసం ప్రార్థనలు చేశారు.
ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సముద్ర జీవుల సంరక్షణకు ప్రభుత్వం చేపల వేటపై తాత్కాలిక నిషేధాన్ని విధించడం అనేది సాధారణ చర్య. సముద్ర జీవ వసరుల పెంపొందన కోసం మే - జూన్ మధ్యకాలంలో వేట ఆపివేస్తారు.
ఇప్పుడు నిషేధం ముగియడంతో మత్స్యకారులు ఉపాధిని తిరిగి ప్రారంభించేందుకు ఉత్సాహంగా సిద్ధమయ్యారు. మత్స్యకార బస్తీల్లో పండుగ వాతావరణం నెలకొంది. తమ జీవనాధారమైన వేట మళ్లీ ప్రారంభమైనందుకు మత్స్యకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
రానున్న రోజుల్లో మార్కెట్‌లో చేపల సరఫరా పెరిగే అవకాశం ఉన్నదని, ధరలు కొంత స్థిరమవుతాయని వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి.

# నిరుద్యోగులకు హామీ ఇచ్చినట్టే భృతి ఇవ్వాలి: ఏ.ఐ.వై.ఎఫ్ డిమాండ్

**జూన్ 15 నుంచి జూలై 13 వరకు దరఖాస్తుల సేకరణ, జూలై 14న కలెక్టర్‌కు వినతి**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూన్ 15:**ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతి చెల్లించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ.ఐ.వై.ఎఫ్) డిమాండ్ చేసింది.
ఈ మేరకు విశాఖపట్నం జిల్లా అల్లిపురంలో ఉన్న సిపిఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి వై. రాంబాబు అధ్యక్షత వహించగా, జిల్లా నిర్మాణ బాధ్యులు పి. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై భవిష్య కార్యాచరణకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెంగువ అచ్యుతరావు మాట్లాడుతూ, 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ నిరుద్యోగుల విషయంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదని, ఇప్పుడు మరోసారి అధికారంలోకి వచ్చినా అదే నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. ఏడాది కాలంగా ప్రభుత్వ విధానాల్లో నిరుద్యోగ భృతి అంశం కనిపించడం లేదని అన్నారు.
జూన్ 15 నుంచి జూలై 13 వరకు జిల్లాలోని నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు సేకరించి, జూలై 14న వాటిని కలెక్టర్‌కు వినవించనున్నట్టు అచ్యుతరావు ప్రకటించారు. అవసరమైతే నిరుద్యోగులను సమీకరించి భారీ స్థాయిలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె. సందీప్, ఉపాధ్యక్షులు యు. నాగరాజు, కార్యవర్గ సభ్యులు శివ, ఎన్. మధు, రెడ్డి రావి, అశోక్, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరణ.

● అరకు ఎమ్మెల్యే మాత్యలింగం.



అరకులోయ పెన్ పవర్ 15:ఆంధ్ర రాష్ట్రంలో 5 కోట్ల మందికి చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, ప్రజలకు నిజం తెలియాలని చంద్రబాబు వెన్నుపోటు పుస్తకావిష్కరణ చేస్తున్నామని అరకు ఎమ్మెల్యే మాత్యలింగం ఆదివారం పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై జగన్ అంటే నమ్మకం%-%చంద్రబాబు అంటే మోసం' పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుస్తకాన్ని రూపొందించిందనీ ఆయన తెలిపారు. అరకు నియోజకవర్గం శాసనసభ్యుడు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో అరకులోయ మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు (సోమవారం 16 జూన్ 2025) ఉదయం 10:00 గంటలకు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగునుందనీ వారు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. వైసీపీ జడ్పిటిసిలు,ఎంపీపీలు ర్పంచులు,ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావలని వారు విజ్ఞప్తి చేశారు.

## డీసీఎంఎస్ చైర్మన్ కోట్నీ బాలాజీకి ఎంపీ సీఎం రమేష్ శుభాకాంక్షలు





**అనకాపల్లి, పెన్ పవర్ జూన్ 15 :**
ఉమ్మడి విశాఖ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ( డీసీఎంఎస్) కొత్త చైర్మన్‌గా కోట్నీ బాలాజీ ప్రమాణ స్వీకరించిన సందర్భంగా, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పెంటకోట కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నేతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ రమేష్, "డీసీఎంఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి. రైతుల హక్కుల కోసం పనిచేసే నూతన చైర్మన్ బాలాజీకి అభినందనలు. సహకార రంగాన్ని బలోపేతం చేయడంలో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు.
విద్యార్థి దశ నుంచే తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్న బాలాజీకి పార్టీ అధిష్టానం విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి తెలుగుదేశం నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాన దాతల దినోత్సవం



**గాజువాక :పెన్ పవర్,జూన్ 15**
వరల్డ్ బ్లడ్ డోనర్స్ సందర్భంగా సంజీవిని బ్లడ్ క్యాంపు వారి ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపు లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆపదలో ఉన్నవారికి రక్తం కావాలి అని అడిగిన వెంటనే రక్తం అందించిన సోదరుడు 82 సార్లు తన రక్తాన్ని దానం చేసిన రక్త దాత నమ్మి సతీష్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన 75 వార్డు అధ్యక్షుడు గాజువాక మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కోన చిన్న అప్పారావు స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి దేవర ఆనంద్ వియ్యపు నరేష్ పిట్ట అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం





**గాజువాక: పెన్ పవర్,జూన్ 15**జివియంసి 85 వ వార్డు పరిధి, ఫార్మా సిటీ కాలనీ, లేమర్తి జెడ్పీ హైస్కూల్ లో ఆదివార%శీ% ఉచిత మెగా కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు తెలుగుదేశం పార్టీ 85 వ వార్డు టిడిపి కమిటీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు..
కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యుడు , 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశే%శీ%ద్ర రావు , కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొ%శీ%ప వెంకట రావు, వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున, ట్రస్ట్ సభ్యులు సింగంపల్లి రామారావు, లెక్కల సత్యనారాయణ మాస్టార్ , వాలంటీర్ దేవ హర్షిణి , వార్డు సెక్రటరీ విందుల రాజు, మాజీ సర్పంచ్ చిమిటి అర్జున, డొక్క రమేష్ , కర్రి తలుపుల నాయుడు, పెదపాటి శివ రామకృష్ణ కర్రి అప్పలరాజు, జంప అప్పారావు,ఎదూరి కుమార్, పెయ్యల నరసింగరావు, మూర్తి పాల్గొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిర%శీ% లో 135 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు , ఐ డ్రాప్స్ అందించారు
అలాగే 42 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.
ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణులు డా. దుర్గా భవాని , కాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, వైద్య సిబ్బంది మరియు యూత్ పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనపై 'మోసం' పుస్తకం ఆవిష్కరణ

జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం : కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పుస్తకాన్ని విడుదల చేసిన వైఎస్సార్ సీపీ నేతలు





**పెన్ పవర్, విశాఖపట్నం – జూన్ 15:**కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో తీవ్ర వైఫల్యాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం' అనే పుస్తకాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు విడుదల చేశారు.
ఆదివారం (జూన్ 15) విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కీలక నేతలు పాల్గొన్నారు.
ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, పి.ఎ.సి సభ్యులు, సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్, రాష్ట్ర నేతలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఒకటే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు కళ్లారా చూసే విధంగా మోసపూరిత పాలన సాగింది. ఎన్నికల హామీలు అమలు కాలేదు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతులకు నష్టపరిహారం, మహిళలకు భద్రత వంటి అంశాల్లో పూర్తిగా వైఫల్యం కన్పిస్తోంది" అని విమర్శించారు. కూటమి పాలన అబద్దాలపై ఆధారపడి ఉందని, నిజాలు చెప్పే ఈ పుస్తకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి అవగాహన కల్పించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో
పార్టీ పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు పెర్ల విజయచంద్ర, నాయకులు పి.వి.ఎస్.ఎన్. రాజు (ఉడా రవి), రోంగాలి జగన్నాథం, గోలగని శ్రీనివాస్, జహీర్ అహ్మద్, నడింపల్లి కృష్ణంరాజు, రవి రాజు, బాణాల శ్రీనివాసరావు, చెన్నా జానాకి రామ్, ప్రధాన కార్యదర్శి అల్లు శంకర్ రావు, ద్రోణం రాజు శ్రీ వత్సవ, కటారి అనిల్ కుమార్ రాజు, అనుబంధ నాయకులు పెడాడ రమణి కుమారి, బర్కత్ అలీ, పులగం కొండ రెడ్డి, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, సకలభక్తుల ప్రసాదరావు, కర్రి రామి రెడ్డి, బోండా ఉమా మహేశ్వరరావు, దేవరకొండ మార్కండేయులు, కార్పొరేటర్లు కరజాడ శశికళ, బిపిఎన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి కిరణ్, కాళిదాస్ రెడ్డి, అల్లంపల్లి రాజబాబు, కిరణ్ రాజు, పల్లా దుర్గారావు, డా. మంచా నాగ మల్లీశ్వరి, కొణతాల రేవతి రావు, జీలకర్ర నాగేంద్ర, పద్మ శేఖర్, నీలి రవి, బెహ్మాలం పద్మావతి, శ్రీదేవి వర్మ, శ్రీనివాస్ గౌడ్, కొట్యడ సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ వేడుకలకు ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ వేదిక కానుందా!



● గోల్ఫ్ క్లబ్ గ్రౌండ్ ప్రాంతాన్ని పరిశీలించిన జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 15:** ఈనెల 21న నిర్వహించబోయే యోగ దినోత్సవ వేడుకలకు 13వ వార్డు మూడసర్లోవ రిజర్వాయర్ సమీపంలో గల ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ గ్రౌండ్ ప్రాంతాన్ని జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి.ఎ యం అండ్ హెచ్ ఓ డాక్టర్ కిషోర్ కుమార్. ఈ ఇ, ఎస్ ఇ,డి ఇ, అధికారులు పరిశీలించారు.
సుమారు50 వేల మందితో యోగాసనాలు వేసేందుకు అణువుగా ఉన్న ఈ ప్రాంతాన్ని తటస్థంగా ఉంచుతున్నట్లు అవసరాన్ని బట్టి ఈ ప్రాంతాన్ని ఉపయోగించేందుకు ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని,గోల్ఫ్ క్లబ్ గ్రౌండ్ కి గల ఉన్న ప్రధాన ద్వారాలు రాకపోకలకు అణువుగా ఉన్నాయని సుమారు 100 ఎకరాలు గల ఈ ప్రాంతం సుమారు 50 వేల మంది యోగాసనాలకు అనువుగా ఉందని, హెల్త్ సిటీ ప్రాంతంలో గల క్రీడా మైదానాన్ని వాహనాలు నిలిపేందుకు స్థలం పరిశీలించడం జరిగిందని జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి. తెలియజేశారు. జీవీఎంసీ శాలరీ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## క్షతగాత్రులను భరోసా కల్పించిన ప్రభుత్వ విప్.

మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 15.పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం, బాతుగుడబ గ్రామానికి చెందిన ఆరుగురు పై శనివారం నాడు పిడుగు పడింది. వారిలో నలుగురు మహిళలు ఇద్దరు పురుషులు ఉన్నారు. ఇద్దరు మహిళలు పరిస్థితి విషమంగా ఉండడంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిని వైద్యులు పరిశీలించి ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం నాడు జిల్లా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. వారి ఆరోగ్య పరిస్థితులపై ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆమె సూచించారు. ఎమ్మెల్యే విజయవాడ వెళ్లి వస్తుండగా మధ్యలోనే ఈ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని ఆమె తన స్వగ్రామానికి కూడా వెళ్లకుండా హుటాహుటిన బాధితులను పరామర్శించడానికి వచ్చినందుకు బాధిత కుటుంబీకులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామని. మాకు కొండంత ధైర్యం వచ్చిందని అలాగే .తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారని వారు అన్నారు.

## మామిడి రైతులను ఆదుకోవాలి

**తిరుపతి: జూన్ 15.పెన్ పవర్.** చంద్రబాబు ప్రభుత్వం మామిడి రైతులను నిలువునా మోసం చేస్తోందని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వెంటనే మామిడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్కువ పంట వచ్చిన నేపథ్యంలో తక్కువ ధరకు జ్యూస్ ఫ్యాక్టరీలు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం 8 రూపాయలు కిలో కొనుగోలు చేయమని చెప్తే 4 రూపాయలకే కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారు" అని పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు.
ఉద్యానవన శాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా రైతులను ఎలా గిట్టుబాటు ధర కల్పిస్తారు?. జ్యూస్ ఫ్యాక్టరీలు వద్ద 100 టోకెన్లు వాళ్లకు కావాల్సిన వాళ్ళకే ఇచ్చి, మిగిలిన రైతులకు అన్యాయం చేస్తున్నారు. రాష్ట్రంలో మామిడి రైతుల పరిస్థితి దారుణంగా ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు కిలో 15 రూపాయలు యావరేజ్‌కు మామిడి కొనుగోలు చేశారు. గత మూడేళ్లుగా దాదాపు రూ.22 రూపాయలు గిట్టుబాటు ధర పలికింది. ఇప్పుడు మరి దారుణంగా చంద్రబాబు పాలనలో కిలో 4 రూపాయలకు ఫ్యాక్టరీలు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారు.
ఏలూరు జిల్లా, నూజివీడు, కృష్ణా జిల్లా, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పొదిలిలో వైయస్ జగన్ పర్యటన సందర్భంగా రైతులపై కేసులు పెట్టారు. ఏ పంటకు మీ ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తున్నారో చెప్పాలి. చంద్రబాబు పాలనలో రైతులు గురించి పట్టించుకున్నది ఎన్నడు లేదు. వ్యవసాయం చేయడం దండగ అని చంద్రబాబే అన్నారు" అని పెద్దిరెడ్డి గుర్తు చేశారు.
ఏ ఫ్యాక్టరీలో 4 రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదు జీడి నెల్లూరులో రైతులు ఆందోళన చేశారు. రైతులు సరైన వివరాలు లేకుండా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మామిడి రైతులను ఆదుకోవాలని వైయస్ఆర్‌సీపీ తరపున డిమాండ్ చేస్తున్నా.. రాష్ట్ర వ్యాపారంగా ఉన్న మామిడి రైతులను గిట్టుబాటు ధర 8 రూపాయలు కల్పించి ఆదుకోవాలి" అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

# బంగాళదుంప రసం.. ఇలా వాడండి.. చర్మం మెరిసిపోతుంది..



హైదరాబాద్ పెన్ పవర్: బయటకు వెళ్లాలంటే చాలామంది ఇబ్బంది పడతారు. ఫేస్?పై ఉండే మచ్చల.. మొటిమలు.. ముడతల వల్ల ఎక్కడకువెళ్లలేరు. మేకప్? వేసుకున్నా సరే ఇబ్బందిగా ఫీలవుతారు. మచ్చలను.. మొడిమల స్పాట్స్? ను.. ముడతలను వంటింటి చిట్కాలు ఉపయోగించి చర్మాన్ని ఉంచుకోవచ్చు. వీటన్నింటిని ఒక్కసారిగా పోగొట్టుకోలేం. కానీ, కొన్ని ప్రయత్నాలు చేస్తే ఈజీగానే సమస్యని దూరం చేసుకోవచ్చు. అందులో ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి. వీటిలో భాగంగా బంగాళాదుంపని వాడి ముఖంపై ఉన్న సమస్యల్ని ఎలా దూరం చేసుకోవాలో తెలుసుకోండి.ముఖానికి బంగాళాదుంప రసంని వాడితే చాలా మార్పులు కనిపిస్తాయి. దీనిని రెగ్యులర్‌గా, కనీసం వారంలో 2 రోజులు వాడితే స్కిన్ ప్రాబ్లమ్స్ చాలా వరకూ తగ్గుతాయి. స్కిన్ కూడా అందంగా మెరుస్తూ కనిపిస్తుంది. .

విటమిన్ సి : బంగాళదుంప రసంలో ప్రకాశింపజేసే లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్? సి మెలనిన్? అనే ఓ రకమైన కొవ్వు పదార్థాన్ని తగ్గిస్తుంది. దీనివలన శరీరంపై నల్లమచ్చలు తగ్గుతాయి. రోజూ రాత్రి సమయంలో బంగాళ దుంప రసాన్ని ఫేస్?కు పట్టించి.. మచ్చలున్న ప్రాంతంలో దీనితో మాలిష్? చేయాలి. క్రమేణ మచ్చలు మటుమాయం అయి.. చర్మం అందంగా ఉంటుంది.

ఫ్రీ రాడికల్స్....యాంటీఆక్సిడెంట్‌లు: బంగాళదుంప రసంలో ఉండే ఫ్లేవనాయిడ్లు .. ఫ్రీ రాడికల్స్....యాంటీఆక్సిడెంట్‌లు.. చర్మంపై కలిగే ఒత్తిడిని తగ్గిస్తాయి. పిగ్మెంటేషన్? సమస్యలనుంచి కాపాడుతుంది. వృద్ధాప్యంలో చర్మంపై ఏర్పడే ముడుతలను నివారిస్తుంది. చర్మం కాంతివంతంగా ఉంచేందుకు బంగాళదుంప రసం కీలకపాత్రపోషిస్తుంది.

ఎంజైమ్?లు: బంగాళదుంప రసంలో అనేక ఎంజైమ్? లు ఉంటాయి. ఇవి హెల్దీ చర్మకణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుది. చర్మ పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది. చర్మంపై ఏర్పడిన అలెర్జీని తగ్గిస్తుంది. మొటిమల మచ్చలను తొలగిస్తుంది. చర్మం కాంతివంతంగా: బంగాళదుంప రసం స్కిన్? బ్లీచింగ్? ఏజంట్? గా పని చేస్తుంది. మొటిమలు.. వృద్యాప్యం వలస ఏర్పడే స్పాట్స్? ను తొలగిస్తుంది. పొటాటో ఉండే స్టార్చ్ కంటెంట్ చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది.

చర్మం హైడ్రేట్ గా : బంగాళదుంప రసం చర్మాన్ని హైడ్రేడ్?గా ఉంచుతుంది. చర్మం మంటగా ఉంటే ఈ రసం అప్లై చేస్తే ఉపశమనం కలుగుతుంది. . పొడి బారిన చర్మం.. ఎర్రబడిన చర్మం ఉన్నవారికి బంగాళదుంప రసం చాలా ఉపయోగపడుతుంది. చర్మంపై చిన్న చిన్న పుండ్లను తగ్గిస్తుంది. నల్లటి వలయాలు..కళ్ళ కింద బంగాళాదుంప రసం లేదా బంగాళాదుంప ముక్కలను పూయడం వల్ల నల్లటి వలయాల సమస్య తగ్గుతుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది.

# ఫస్ట్ టైం ఎమ్మెల్యేలు ఈమెను చూసి నేర్చుకోండి.. చంద్రబాబు క్లాస్




హైదరాబాద్ పెన్ పవర్: నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి కుటుంబానికి ఒక ప్రత్యేకత ఉంది. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆయన రాజకీయాల్లోకి రావడంతో ప్రజలకు పెద్దగా పరిచయం అక్కరలేకుండా పోయింది. తొలుత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీ నుంచి రాజ్యసభ గా ఎంపికయ్యారు. తర్వాత 2024 ఎన్నికల్లో ఆయన వైసీపీ అధినేత జగన్ వ్యవహారశైలిపై విసుగు చెంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనను ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డికి ఎమ్మెల్యే టిక్కెట్ టీడీపీ నుంచి లభించింది. పారిశ్రామికవేత్తగా ఎదిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తాను ఏర్పాటు చేసిన వీపీఆర్ సంస్థ ద్వారా నెల్లూరులోని అనేక నియోజకవర్గాలలో మంచినీటితో పాటు ఇతర ప్రజాసమస్యలను పరిష్కరించేదిశగా అడుగులు వేశారు.

**కోవూరు నుంచి గెలిచి...**

దీంతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి కోవూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి వైసీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై విజయం సాధించారు.వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తొలిసారి రాజకీయాల్లోకి వచ్చారు. వచ్చిన వెంటనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అందులోనూ తాము ఇష్టపడే కోవూరు నియోజకవర్గంలో గెలవడంతో నిరంతరం అక్కడే పర్యటిస్తూ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటంతో డబ్బున్న వాళ్లు ఎన్నికయితే ఎన్నికల తర్వాత అందుబాటులో ఉండరన్న అభిప్రాయాన్ని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెరిపేయగలిగారు. ప్రధానంగా కోవూరు నియోజకవర్గంలో నెలకొన్న రహదారులు, మంచినీటి సమస్యపై ఆమె దృష్టి సా

**నెల్లూరులో ఉన్నప్పటికీ...**

తాను నెల్లూరులోని తన ఇంట్లో ఉన్నప్పటికీ కోవూరు నుంచి కార్యకర్తలు వస్తే వెంటనే వారిని కలసి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, ఆరోగ్యపరమైన సమస్యలతో వస్తే వారికి వైద్య పరంగా కూడా సాయం అందిస్తుండటంతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరులో పాతుకుపోతారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మామూలుగానే సేవా కార్యక్రమాలను చేసి రాజకీయాల్లోకి వచ్చిన కుటుంబం కావడంతో ప్రజాసేవలోనూ ముందున్నారని అంటున్నారు. తన భర్త ఎంపీగా బిజీగా ఉన్నప్పటికీ నెల్లూరు జిల్లాలో నలుమూలల నుంచి వచ్చిన వారికి కూడా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుండటంతో ఆమె సింహపురి పాలిటిక్స్ లో కీలకంగా మారారు.

**టీటీడీ పాలకమండలి సభ్యురాలిగా...**

దీంతో పాటు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు కూడా కావడంతో తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం సిఫార్సు లేఖలకోసం వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వద్దకు వచ్చే వారిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో వైద్యం కోసం మాత్రమే కాకుండా మరొక వైపు తిరుమలలో సిఫార్సు లేఖలు కోసం వచ్చే వారే అధికం. ఒకవైపు గృహిణిగా మరొక వైపు రాజకీయ నేతగా కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి డిఫరెంట్ స్టయిల్ లో వెళుతున్నారని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ లో అన్నారట. అందరూ ఆమెను చూసి నేర్చుకోవాలని, తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా పట్టుదల, అంకిత భావం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని చూసి అలవర్చుకోవాలని చెప్పడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

# మృత్యువు ఇంటి తలుపు తట్టినా డోర్ తీయని ఆ ఏడుగురు?




హైదరాబాద్ పెన్ పవర్: మృత్యువు ఇంటి ద్వారం వద్దకు వచ్చి వెళ్లిపోతుందంటే ఎవరూ నమ్మరు. అయితే దీనిని ఖచ్చితంగా కొన్ని సార్లు నమ్మి తీరాల్సిందే. ఎందుకంటే ఖచ్చితంగా మరణించే ఘటన నుంచి తప్పించుకోవడానికి అనేక కారణాలుంటాయి. అది వాళ్లంతట వాళ్లు తీసుకున్న నిర్ణయాలు కొన్ని అయితే, మరికొన్ని అవాంతరాలతో ఆగిన వారు మరికొందరు. అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా ప్రమాదం ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తుంది. ఏడుగురు వివిధ కారణాలతో ప్రయాణాన్ని మానుకోవడంతో మృత్యువు నుంచి తప్పించుకున్నారు.

**వందల మంది మరణించిన...**

అహ్మదాబాద్ లో విమాన ప్రమాదం జరిగి దాదాపు 276 మంది మరణించిన సంగతి తెలిసిందే. విమానంలో ఉన్న ఒకే ఒక్కడు ప్రాణాలతో బయటపడ్డారు. రమేష్ కుమార్ విశ్వాస్ ఒక్కరే అదృష్ట వశాత్తూ ప్రాణాలను దక్కించుకున్నాడు. మృత్యువును జయించాడు. ఇక అయితే ఏడుగురు ప్రయాణికులు అహ్మదాబాద్ విమానంలోకి ఎక్కకుండానే వివిధ కారణాలతో మానుకున్నారు. దీంతో ఆ ఏడుగురు ప్రాణాలు దక్కాయని చెప్పాలి. దీంతో మృత్యువు వారి చెంతకు వచ్చి మరీ ముఖం చాటేసిందనే అనుకోవాల్సి ఉంటుందో.

**అహ్మదాబాద్ నుంచి...**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఏడుగురు తృటిలో తప్పించుకున్నారు. అందులో ఒకరు భూమి చౌహాన్. అహ్మదాబాద్ లో ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా పది నిమిషాలు ఆలస్యం కావడంతో భూమి చౌహాన్ ప్రయణించలేకపోయారు. ఇక మరో ప్రయాణకుడు తాను ఇప్పుడు ప్రయాణించలేనని ప్రయాణాన్ని క్యాన్సిల్ చేసుకోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆయన వయసు పెద్దది కావడంతో ఆరోగ్య సమస్య దృష్ట్యా ప్రయాణాన్ని విరమించుకున్నాడు. ఇక మరొక ఇద్దరికి వీసా, పాస్ పోర్టులు సక్రమంగా లేకపోవడంతో అధికారులు వారి ప్రయాణానికి అడ్డుచెప్పారు. ఇక మరొకరు తల్లి తన కోసం విలపిస్తుందని ఒక కుమారుడు తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నాడు. ఇలా ఏడుగురు మృత్యువు సమీపంలోకి వచ్చినా బతికి పోయారు.

# పూణెలో ఘోర ప్రమాదం.. పాత వంతెన కూలి ఆరుగురి మృతి




హైదరాబాద్ పెన్ పవర్: మహారాష్ట్ర పూణెలో ఘోర ప్రమాదం జరిగింది. ఇంద్రాయణి నదిపై వంతెన కూలి పోయి ఆరుగురు మృతి చెందారు. వంతెన కుప్పకూలడంతో ఆరుగురు మృతి చెందగా, ఇరవై ఐదు మంది గల్లంతయ్యారు. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చి వంతెనపైకి వచ్చి నదిని చూస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న వంతెన వంతెనపై నుంచి సెల్ఫీ దిగేందుకు కొందరు ప్రయత్నించారు. ఈ సమయంలో ఇంద్రాయణి నదిలో వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. పాత వంతెనపై ఎక్కువ మంది వెళ్లడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది.

**పాత వంతెన పైకి...**

పాత వంతెన పైకి ఎవరినీ ఎవరూ అనుమతించరు. ఈ వంతెనకు ప్రత్యామ్నాయంగా మరొక వంతెనను నిర్మించారు. అక్కడ ఆలయాన్ని సందర్శించుకునేందుకు ఎక్కువ సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. ఇంద్రాయణి నదిపై ఉన్న కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఎక్కువ మంది వీకెండ్ లో పర్యాటకులు వస్తుంటారు. గల్లంతయిన వారిలో కొందరిని స్థానికులు రక్షించారని తెలిసింది. ఇంద్రాయణి నదిపై ముప్ఫయి ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనను ఇప్పుడు వినియోగించకుండా వదిలేయడం, అక్కడ సెక్యూరిటీ లేకపోవడంతో పర్యాటకులు దానిపైకి ఎక్కడంతో అది ఒక్కసారిగా కూలిపోయింది.

**భారీ వర్షాలకు వరద నీరు...**

రెండు రోజులుగా కురుస్తునన భారీ వర్షాలకు ఇంద్రాయణి నదిలో వరద నీరు ఎక్కువగా ఉండటంతో వంతెన మీద పడి నుంచి వారుకొట్టుకు పోయారు. ప్రస్తుతం వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కనీసం వీకెండ్ లో అయినా ఇటువంటి పాత కాలం వంతెనల వద్ద సైన్ బోర్డులుఏర్పాటు చేయాలని, వంతెనపైన ఎక్కడం ప్రమాదకరమని, అలాగే పోలీసులను కూడా ఉంచితే ఈ పరిస్థితి తలెత్తేది కాదని అంటున్నారు. పర్యాటకులు ఎక్కువగా వచ్చే వీకెండ్ లో అయినా ఇలాంటి ఏర్పాటు చేయాల్సిందని, లేకుంటే వంతెనను ప్రభుత్వమే కూల్చివేసిఉంటే ఇంతదారుణం జరిగి ఉండేది కాదని అంటున్నారుజ

# వరస ప్రమాదాలకు కారణాలేంటి? అలెర్ట్ అయిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం




హైదరాబాద్ పెన్ పవర్: ఉత్తరాఖండ్ లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మృతుల సంఖ్య ఏడుకు చేరుకుంది. ఉత్తరాఖండ్ లోని గౌరీకుండ్ లో ఈ ప్రమాదం జరిగింది. వాతావరణం సహకరించకపోవడం, ఉదయం 5.30 గంటల సమయంలో హెలికాప్టర్ బయలుదేరడంతో మంచుకురుస్తుండటంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఉత్తరాంఖండ్ లో వరస హెలికాప్టర్ ప్రమాదాలు ఆందోళనను కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకూ ముప్ఫయి మంది మరణించారు. కేదార్ నాథ్ ఆలయం తెరుచుకున్న తర్వాత ఇప్పటి వరకూ ఐదు హెలికాప్టర్లు ప్రమాదానికి గురయ్యాయి.

**సీరియస్ అయిన సీఎం...**

ఆర్యన్ ఏవియేషన్ కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్ నాథ్ కు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. వరస హెలికాప్టర్ ప్రమాదాలకు గల కారణాలపై విచారణ జరపాలని డిమాండడ్ వినిపిస్తుంది. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ కూడా ఈ వరస ప్రమాదాలపై సీరియస్ అయ్యారు. హెలికాప్టర్ నిర్వహణలో లోపాలు ఉన్నాయా? లేక వాతావరణం అనుకూలించకే ఇటువంటి ఘటనలు జరుగుతన్నాయా? అన్నది విచారణలో తేల్చాలని సీఎం ఆదేశించారు. ఉత్తరాఖండ్ లో వాతావరణం ఎప్పటికప్పుడు మారుతుంటాయి. పైలట్ తో సహా ఏడుగురు మరణించారు.

**ప్రతి ఐదు నిమిషాలకు...**

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా హెలికాప్టర్లను నడపాలని కూడా ఆదేశాలు అందాయి. కేదార్ నాథ్ కు ప్రతి ఐదు నిమిషాలకు ఒక హెలికాప్టర్ వెళుతుంటుంది. కేదార్ నాథ్ ను దర్శించుకునే యాత్రికుల కోసం ఈ హెలికాప్టర్లను వినియోగిస్తారు. దీంతో చార్ ధామ్ యాత్రకు హెలికాప్టర్ ఫ్రీక్వెన్సీని తగ్గించాలని నిర్ణయించారు. మే 2వ తేదీన కేదార్ నాథ్ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.అప్పటి నుంచి వరస ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేక మంది మృత్యువాత పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలకు ఇక చెక్ పెట్టాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం భావిస్తుంది. హెలికాప్టర్ ల పనితీరును పరిశీలించిన తర్వాత మాత్రమే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# మరో మూడు రోజులు భారీ వర్షాలు.. అలెర్ట్ చేసిన వాతావరణ శాఖ

హైదరాబాద్ పెన్ పవర్: మరో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు పడతాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో భారీ వర్షాలు పడతాయని చెప్పింది. పగటి పూట భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయని అన్నారు. కొన్నిచోట్ల భారీ వర్షాలు, మరికొన్నిచోట్ల మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**మోస్తరు నుంచి తేలికపాటి...**

ఉత్తరకోస్తా, దక్షిణ కోస్తా లో ఈరోజు మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. బలమైన ఈదురుగాలులు వీస్తాయని, గంటకు ముప్ఫయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది. రాయలసీమలో వర్షాలు మోస్తరుగా పడతాయని, కొన్ని చోట్ల పిడుగు పడే అవకాశముందని కూడా హెచ్చరించింది. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం పడే అవకాశముందని చెప్పింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**ఎల్లో అలెర్ట్ జారీ**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో పాటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో ఇంకా మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు పడతాయని తెలిపింది. జోగులాంబ గద్వాల్, నారాయణపేట, వనపర్తి, రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబబాబాద్, వరంగల్ జిల్లాలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కూడా మోస్తరు వర్షాలు పడతాయని చెప్పింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# అంతర్జాతీయ క్రికెట్‌లో రెండు కొత్త రూల్స్.. న్యూ బాల్ అప్పుడే ఉపయోగించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మెన్స్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రెండు కొత్త రూల్స్ తీసుకొని వచ్చింది. ఆదివారం (జూన్ 15) ప్రకటించిన ఈ రూల్స్ లో కంకషన్ ప్రత్యామ్నాయ నియమాలను సవరించడంతో పాటు వన్డే ఫార్మాట్ లో కొత్త బంతులను ఎప్పుడు ఉపయోగించాలో తెలిపింది. కంకషన్ సబ్‌స్టిట్యూట్ లో గందరగోళాన్ని తొలగించగా.. వన్డే ఫార్మాట్ లో బ్యాట్, బంతికి మధ్య కాంటెస్ట్ రసవత్తరంగా మార్చాలనే లక్ష్యాలను పెట్టుకుంది. ఐసీసీ సవరించిన రెండు రూల్స్ ఇప్పుడు చూద్దాం.

### వన్డేల్లో సవరించిన రెండు-బాల్ నియమం:

వన్డేల్లో రెండు న్యూ బాల్స్ ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు తొలి న్యూ బాల్ 25 ఓవర్లకు ముందు రెండో న్యూ బాల్ 25 ఓవరాల్ తర్వాత తీసుకునే రూల్ ఉంది. ఈ రూల్ ను ఐసీసీ సవరించింది. తాజాగా ఐసీసీ ప్రకటించిన రూల్ ప్రకారం రెండు కొత్త బంతులను 34 ఓవర్లలోపే వాడుకోవాలి. 34 నుంచి 50 ఓవర్ల మధ్యలో ఆ రెండు బంతుల్లో ఒకటే ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ మార్పు బౌలర్లకు అనుకూలంగా మార్చాలని ఐసీసీ భావించింది. ముఖ్యంగా చివరి ఓవర్లలో రివర్స్ స్వింగ్ రాబట్టడానికి ఈ రూల్ బౌలర్లకు ఉపయోగపడుతుంది.

### కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ లో సవరించిన మార్పులు:

ఈ రూల్ ప్రకారం టాస్‌కు ముందు కెప్టెన్లు ఐదుగురు కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ జాబితాను సమర్పించాల్సి ఉంటుంది. ఈ జాబితాలో
ఒక బ్యాట్స్‌మన్
ఒక ఆల్ రౌండర్
ఒక వికెట్ కీపర్
ఒక స్పిన్నర్
ఒక ఫాస్ట్ బౌలర్ ఉండాలి.

ఇప్పటి వరకు జట్లు ముందస్తు ప్రకటన లేకుండానే మ్యాచ్ సమయంలో కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలో అప్పటికప్పుడు ఎవరిని పంపించాలనే నిర్ణయం తీసుకునేవారు. కానీ ఇప్పుడు ముందుగానే ఐదుగురు కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ జాబితాను సమర్పించాల్సి ఉంటుంది.

# మొత్తం 71 టెస్ట్ మ్యాచ్‌లు.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ పూర్తి షెడ్యూల్ ఇదే






**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2023-25 ముగిసింది. శనివారం (జూన్ 14) లార్డ్స్ లో ముగిసిన ఫైనల్లో ఆస్ట్రేలియాపై సౌతాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి 27 ఏళ్ళ తర్వాత ఐసీసీ టైటిల్ అందుకుంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి 2025-27 టెస్ట్ ఛాంపియన్ షిప్ నాలుగో ఎడిషన్ పైనే ఉంది. ఈ సైకిల్ లో మొత్తం 71 టెస్ట్ మ్యాచ్ లు జరుగుతాయి. ఆస్ట్రేలియా అత్యధికంగా 22 టెస్ట్ మ్యాచ్ లు ఆడనుంది. టీమిండియా 18 మ్యాచ్ లు ఆడుతుంది. బంగ్లాదేశ్, శ్రీలంక 12 టెస్ట్ మ్యాచ్ లే ఆడనున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం.

2025-27 టెస్ట్ ఛాంపియన్ షిప్ నాలుగో ఎడిషన్ లో మొత్తం 9 జట్లు ఆడతాయి. జూన్ 17 నుండి గాలెలో జరగబోయే మొదటి టెస్ట్‌లో శ్రీలంక, బంగ్లాదేశ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ తో టెస్ట్ ఛాంపియన్ షిప్ నాలుగో ఎడిషన్ ప్రారంభమవుతుంది. రెండుసార్లు రన్నరప్‌గా నిలిచిన టీమిండియా శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో రానున్న టెస్ట్ సైకిల్ ను ఆడబోతుంది. తాజాగా టెస్ట్ సిరీస్ గెలిచిన సౌతాఫ్రికా 2025 అక్టోబర్‌లో పాకిస్తాన్‌తో ఈ ఎడిషన్ లో తమ తొలి సిరీస్‌ను ఆడనుంది. టాప్ 2 కి అర్హత సాధించిన జట్లు ఫైనల్ ఆడతాయి. ఫైనల్ వేదిక ఖరారు కావాల్సి ఉంది.

**ఐసీసీ WTC 2025-27 పూర్తి మ్యాచ్ షెడ్యూల్:**

1)ఆస్ట్రేలియా- 22 టెస్టులు- ఇంగ్లాండ్ (5),న్యూజిలాండ్ (4),బంగ్లాదేశ్ (2),వెస్టిండీస్ (3),దక్షిణాఫ్రికా (3),ఇండియా (5)

2)బంగ్లాదేశ్- 12 టెస్టులు- పాకిస్తాన్ (2),వెస్టిండీస్ (2),ఇంగ్లాండ్ (2),శ్రీలంక (2),దక్షిణాఫ్రికా (2),ఆస్ట్రేలియా (2)

3) ఇంగ్లాండ్-21 టెస్టులు- ఇండియా (5), న్యూజిలాండ్ (3),పాకిస్తాన్ (3),ఆస్ట్రేలియా (5),దక్షిణాఫ్రికా (3),బంగ్లాదేశ్ (2)

4) ఇండియా -18 టెస్టులు- వెస్టిండీస్ (2),దక్షిణాఫ్రికా (2),ఆస్ట్రేలియా (5),ఇంగ్లాండ్ (5),శ్రీలంక (2),న్యూజిలాండ్ (2)

5)న్యూజిలాండ్ -16 టెస్టులు- వెస్టిండీస్ (3),ఇండియా (2), శ్రీలంక (2),ఇంగ్లాండ్ (3),ఆస్ట్రేలియా (4), పాకిస్తాన్ (2)

6) పాకిస్తాన్ -13 టెస్టులు- దక్షిణాఫ్రికా (2), శ్రీలంక (2), న్యూజిలాండ్ (2),బంగ్లాదేశ్ (2),వెస్టిండీస్ (2),ఇంగ్లాండ్ (3)

7) సౌతాఫ్రికా - 14 టెస్టులు - ఆస్ట్రేలియా (3),బంగ్లాదేశ్ (2),ఇంగ్లాండ్ (3),పాకిస్థాన్ (2),భారత్ (2),శ్రీలంక (2)

8) శ్రీలంక - 12 టెస్టులు- బంగ్లాదేశ్ (2),ఇండియా (2), సౌతాఫ్రికా (2),వెస్టిండీస్ (2), పాకిస్తాన్ (2),న్యూజిలాండ్ (2)

9) వెస్టిండీస్ - 14 టెస్టులు- ఆస్ట్రేలియా (3), శ్రీలంక (2), పాకిస్థాన్ (2),ఇండియా (2), న్యూజిలాండ్ (3),బంగ్లాదేశ్ (2)

# పాకిస్థాన్ కంటే దారుణమైన ఫీల్డింగ్.. మూడు రనౌట్స్ ఎలా మిస్ చేశారు..



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఫీల్డింగ్ ఎంత ముఖ్యం అనే విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫీల్డింగ్ లో చక్కగా రాణిస్తే సగం మ్యాచ్ గెలిచేయొచ్చు. కీలక సమయంలో ఒక్క గ్రేట్ క్యాచ్ అందుకొని మ్యాచ్ ని ప్రత్యర్థి వైపు నుంచి లాగేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మెరుపు రనౌట్స్ తో మ్యాచ్ ను మలుపు తిప్పిన సంధర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ తమిళ నాడు ప్రీమియర్ లీగ్ మాత్రం అత్యంత చెత్త ఫీల్డింగ్ తో గల్లీ క్రికెట్ ను గుర్తు చేశారు. శనివారం (జూన్ 14) దిండిగల్ డ్రాగన్స్, మధురై పాంథర్స్‌తో జరిగిన మ్యాచ్ లో ఈ విచిత్ర ఫీల్డింగ్ సంఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేస్తున్న మధురై పాంథర్స్ 20వ ఓవర్లో హై డ్రామా చోటు చేసుకుంది. ఈ ఓవర్ లో పాంథర్స్ బ్యాటర్ కవర్ ఫీల్డర్ వైపు షాట్ కొట్టాడు. కవర్స్ లో ఫీల్డింగ్ చేస్తున్న అశ్విన్ నాన్-స్ట్రైకర్ ఎండ్ వైపు త్రో విసిరాడు. అయితే త్రో మిస్ అవ్వడమే కాదు బ్యాకప్ ఫీల్డర్ కూడా ఎదురుగా ఎవరూ లేరు. దీంతో ఫీల్డర్ పరిగెత్తుకుని వచ్చి బంతి విసిరేలోపు మరో పరుగు పూర్తి చేశారు. వికెట్ కీపర్ ఈ బంతిని అందుకోలేకపోవడంతో మూడో పరుగు కూడా పూర్తి చేశారు. పాయింట్ నుంచి బంతి విసిరినప్పుడు నాన్ స్ట్రైకింగ్ ఎండ్ లో ఎవరూ లేకపోవడంతో బంతి మిడ్ ఆన్ వైపుకు వెళ్ళింది. చివరిగా మిడ్ ఆన్ లో ఉన్న ఫీల్డర్ బంతిని విసరకుండా చేత్తో పట్టుకొని ముందుకు వచ్చాడు. ఒక్క పరుగు కూడా రాని పరిస్థితుల్లో దిండిగల్ డ్రాగన్స్ పేలవ ఫీల్డింగ్ తో ఏకంగా మూడు పరుగులు వచ్చాయి. ఈ మూడు సందర్భాల్లోనూ రనౌట్ ఛాన్స్ లు మిస్ అయ్యాయి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన మధురై పాంథర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 150 పరుగులు చేసింది. 151 పరుగుల లక్ష్యాన్ని డ్రాగన్స్ కేవలం 12.3 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. కెప్టెన్ అశ్విన్ 29 బంతుల్లో 49 పరుగులు చేసి.. శివమ్ సింగ్ తో కలిసి 10.4 ఓవర్లలోనే 124 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

# వెంకీ నాగ్ ఒక మల్టీస్టారర్ చేస్తే..?

...వర్ స్క్రీన్ పై ఒక స్టార్ హీరో కనిపిస్తేనే ఫ్యాన్స్ ఉర్రూతలూగుతారు. అలాంటి తెర మీద ఇద్దరు హీరోలు ...న్ షేర్ చేసుకుంటే ఆ లెక్క వేరేలా ఉంటుంది. కొన్నాళ్లుగా తెలుగు తెర మీద మల్టీస్టారర్ ట్రెండ్ ...నసాగుతుంది. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరి హీరోల మీద ఉంది. ఈ క్రమంలో ...నియర్ స్టార్ హీరోల మల్టీస్టారర్స్ అయితే ఫ్యాన్స్ కి కన్నుల పండగగా ఉంటుందని భావిస్తున్నారు. అది కూడా కొన్ని రేర్ కాంబినేషన్స్ సెట్ అయితే ఫ్యాన్స్ కి వచ్చే కిక్కు మామూలుగా ఉండదు.

అలాంటి ఒక కాంబినేషనే విక్టరీ వెంకటేష్, కింగ్ నాగార్జున కలయిక. వెంకటేష్ సెంటిమెంట్ ఎమోషన్, నాగార్జున రొమాంటిక్ ఇక వర్సటాలిటీ ఇలా ఎవరికి వారు తమదైన శైలిలో మెప్పిస్తూ దశాబ్దాల కాలంగా తమ ఫ్యాన్స్ ని అలరిస్తున్నారు. ఐతే ఆఫ్ స్క్రీన్ వీరిద్దరి మధ్య ఉన్న రిలేషన్ అందరికీ తెలిసిందే. ఆన్ స్క్రీన్ వీళ్లిద్దరు కలిసి నటిస్తే చూడాలని అనుకుంటున్నారు.

వెంకటేష్, నాగార్జున కలిసి మల్టీస్టారర్ సినిమా చేస్తే చూడాలని అటు దగ్గుబాటి ఫ్యాన్స్, ఇటు అక్కినేని ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. ఇద్దరు స్టార్స్ అది కూడా సీనియర్ హీరోలు ఇద్దరు అలా కలిసి ఒక కథలో భాగం అయితే రికార్డులు అదిరిపోతాయి. వెంకటేష్, నాగార్జున మధ్య చాలా క్లోజ్ రిలేషన్ షిప్ ఉంది కాబట్టి ఒకరిది ఎక్కువ మరొకరిది తక్కువ పాత్ర అని కాలిక్యులేట్ చేసుకునే అవసరం ఉండదు. సో సీనియర్ స్టార్స్ లో మల్టీస్టారర్ అంటూ వస్తే మాత్రం తప్పకుండా ఈ ఇద్దరిదే ముందు వచ్చే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.సరైన కథ కుదిరితే వెంకీ, నాగ్ కలిసి నటించడానికి ఎప్పటికైనా రెడీ అనేస్తారు. నాగార్జున సినిమాలో తనది సెకండ్ ప్రియారిటీ ఉన్న పాత్ర అయినా సరే క్యారెక్టరైజేషన్ నచ్చితే చాలు ఓకే చెప్పేస్తాడు. ఇక వెంకటేష్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ కి తిరుగు ఉండదు. సో అర్జెంట్ గా ఈ ఇద్దరిని కలిపే ఒక కథను రైటర్స్ సిద్ధం చేస్తే అదిరిపోతుందని చెప్పొచ్చు. ప్రస్తుతం వెంకటేష్, నాగార్జున ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. తప్పకుండా ఈ కాంబో కుదరాలంటే ఒక మ్యాజిక్ జరగాల్సిందే. మరి అది ఎప్పుడు కుదురుతుందో చూడాలి.

**కుశిత కల్లపు క్యూట్‌నెస్‌ని వెదజల్లుతుంది**







**సంజీదా షేక్ తన తాజా ఫ్యాషన్ షూట్‌లో చాలా అందంగా ఉంది**



...n behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com